GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.
Estd 1925

నంపుటి 9 : సంచిక 104
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : సోమవారం
6-4-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

అడ్రసు మార్పు

మా ఖాతాదారులకు మరియు అభిమానులకు తెలియచేయునదేమనగా మా బట్టల దుకాణము ఇది వరలో వున్న మెయిన్ రోడ్డు (బజారులోనే) మెసర్స్; జయప్రకాష్ మెడికల్ స్టోర్సు పక్కకు మార్చ నైనది.

పాల వెంకటనర్సయ్య, బట్టల వర్తకులు.
మెయిన్ రోడ్, వరంగల్.

కాలదోషంపట్టిన పాతచర్చలపోతపదిక ఎందుకూకొరగదు

రెండోప్రణాళిక వ్యవధిలో ఏర్పడే క్లిష్ట స్థితిగతులు

ఏటా 50 కోట్లవరకూ పన్నులు విధించాలని కేంద్రారికమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ద్వితీయ ప్రణాళికను అమలు పరిచే నిమిత్తం భారత ప్రభుత్వం ప్రతియేటా 50 కోట్లరూపాయలవరకు కొత్తపన్నుల్ని విధించాల్సి వస్తుందని ఆర్థికమంత్రి శ్రీ సి- డి- దేశముఖ్ నేడన్నారు.

పత్రికల భాష సామాన్యులకు అర్థం కావాలి

ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

"వార్తాపత్రికలు తేలిక భాషను వ్రాస్తేనే వాటి సర్క్యులేషన్ ఎంతో పెరుగగలదని నావిశ్వాసం" అని పన్న భారత ప్రధాని పండిత నెహ్రూ అఖిల భారత ద్వితీయ పంజాబీ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

పత్రికలు అభివృద్ధి పరచాలంటే ఆ భాషను సులువుకీ అర్థమయ్యేట్లు తేలిక పదాలతో వ్రాయడమే సులువైన మార్గమని నెహ్రూ అన్నారు. ఈనాటి వార్తాపత్రికల్లో వ్రాసేదంతా చదువుకున్న వారికి పనికి వచ్చే విషయాలుగాని సాధారణ ప్రజలకు పనికి వచ్చేవికావు. వాదగ్గరవున్న పత్రికలేకాక ఇండియాపత్రికలను నా దగ్గరకు తెచ్చినప్పుడు వాటిని నాకు చదువగలుగుతాను గాని అర్థం కావని చెబుతూ ఉండదుకిదు అని నెహ్రూ పేర్కొన్నారు.

మరో భాషను నాశనం చేసి ఏ భాషగాని పైకి వస్తుందనుకో రాదని నెహ్రూ అన్నారు. ఈ సందర్భంలో ఆయన హిందీ భాషను కూడా ప్రస్తావించి క్రాంతి భాషలకేమి స్వతంత్రలుగ లోదని తెలిపారు.

తనకు పంజాబీ భాష అంటే ప్రత్యేకానురాగం ఉన్నదంటూ ప్రధాని నెహ్రూ చిన్నప్పుడు తాను తన తల్లిని (పంజాబ్ క్రాంతియుగాలు) తిరుగుతూ పంజాబీ భాషను నేర్చుకున్నానని కాని యిప్పుడా భాషలో మాట్లాడకలేనని తెలిపారు. (యు-పి-ఐ)

హైద్రాబాద్ శాసనసభ 16, 17 తేదీలందు సమావేశము

నిన్నటు రాష్ట్రద్వితీయ ప్రణాళికను గురించి చర్చింపగలదని తెలుస్తున్నది.



ఆమ్మబడును.

యువరాజు పెండ్లిలో దొంగల రాజు!

మొంటెకార్లో, ఏప్రిల్ 15

మొనాకో కోలకర్లో హెలాబల్ పాంగ్రిల్లో, మొనాకో యువరాజు రైనర్ జోలీవుడ్ తారాగణ కెల్లీల వివాహసందర్భంగా, జరగేసిన ఫిలిప్పీయా దంపతులు (మాస్యూ మెక్లానీ-లు) ఉన్నగదినుండి ఎవరో 35 వేల డాలర్ల విలువగల ఆభరణాలను దొంగిలించారు. (యు-పి-ఐ)

64 సెకన్లలో 100 మీటర్ల ఈత!

ప్రపంచరికార్డు స్థాపించిన డచ్ యువతి

ఐహోగ్, ఏప్రిల్ 15

డచ్ ఈతనిపుణురాలు కాకేర్ ట్లార్స్ అనుబామె గత రాత్రి స్విమ్మింగ్ పూల్లో 100 మీటర్లను ఫ్రీస్టయిల్ యీతిపద్ధతిని 1 నిముషం 4 సెకండ్లలో యిది ప్రపంచ రికార్డును స్థాపించింది. ఈమె గతమార్చి 3 న అమ్స్టర్ డాంలో యిదేమార్గాన్ని 1 నిముషం 4.2 సెకండ్లలో యీదిఉన్నదట.

(యు-పి-ఐ)

నలుగురు ఛీఫ్ సెక్రటరీల చర్చలు

ఉద్యోగస్తుల ప్రమోషన్ సమస్యపై

హైద్రాబాద్, ఏప్రిల్ 15

రాష్ట్ర విభజన తర్వాత ఇక్కడి ఉద్యోగులను ఎలా పంపిణీ జరపాలన్న విషయం చర్చించేందుకు యీ నెలాఖరున యిక్కడ ఆంధ్ర, బొంబాయి, మైసూర్, హైద్రాబాద్ ప్రభుత్వాలఛీఫ్ సెక్రటరీలు సమావేశమౌతారు.

గత మూడునెలలుగా ఆంధ్ర ఛీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డి, హైద్రాబాదు ఛీఫ్ సెక్రటరీ శ్రీ పి. వి. ఆర్. రావులు యీ విషయమై చర్చిస్తున్నారు.

హైద్రాబాదు ప్రభుత్వంక్రింద 95 వేల మంది ఎన్.జి.ఓ.లు, 2500 మంది గెజిటెడ్ అధికారులున్నారు. వారివారి భాషలనుబట్టి వారిని ఆయా రాష్ట్రాలకు పంపవచ్చునను కుంటున్నారు. అయితే మూడు భాషలకు చెందకడిగా మాతృభాష గాగలవారు 30 శాతం, ఇతరులు మరో 10 శాతం ఉన్నారు. వీరి విషయమే తీవ్రంగా ఆలోచించ వలసివస్తున్నదట. (యు-పి-ఐ-)

మా పాకిస్తాన్ కోడికి మూడేకాళ్లు!

నసేమిరా, కాశ్మీర్‌లో ప్లెబిసైటు జరగాల్సిందేనట

పెషావర్, ఏప్రిల్ 15

పాకిస్థాన్ ప్రధాని సుహ్రావర్దీ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి యుక్తివరమున రేఖని పోలివుండగా గైకొందామన్న ప్రధాని నెహ్రూ సూచనను తిరస్కరిస్తూ నడిక్కడొక ప్రకటన చేశాడు. ఏమైనా సరే కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాల్సిందేనని చౌధరి సుహ్రావర్దీ అన్నాడు.

రేపిక్కడ ప్రారంభమయ్యే కాన్ఫరెన్సు ఒడంబడిక చేశాల మంత్రుల సమావేశానికై యిక్కడికి వచ్చిన పాక్ ప్రధాని ముఖ్య ప్రాధ్యాన్యంలో శాంతి, సుస్థిరతలకై ఎందుకైన తనదేశం సిద్ధంగా ఉందని కూడా పేర్కొన్నాడు.

(యు-పి-ఐ)

ఈతమాషా విన్నారా!

కరీంనగర్, ఏప్రిల్ 15

కరీంనగర్‌లో ఏప్రిల్ 8 నుండి 10 వరకు జరిగిన భారతకమ్యూనిస్టు పార్టీ తెలంగాణ కమిటీ సభలకు హాజరైన డెలిగేట్లనుగురించిన ఒక ముచ్చటైన వివరం నేను తెలిపింది:

తమసభకు 30 మంది డెలిగేట్లు వచ్చారు. వారందరి మొత్తం వైసు శరీరం 213 సంవత్సరాల 7 నెలల 28 రోజులు. వారందరి రహస్యదేహం మొత్తం 340 సంవత్సరాల 5 నెలలు. (ఎ. ఎన్. ఎస్)

బాల చిత్రలేఖనం

నగరంలో ప్రదర్శన

హైద్రాబాదు, ఏప్రిల్ 15

ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో నిన్నటి రోజున ఆర్టు కాలెయిరీలో శంకర్స్ వీక్లీ వారి ఆశ్చర్యమున జరిగిన అంతర్జాతీయ బాలబాలికల చిత్రలేఖన ప్రదర్శన మునకు హైద్రాబాదు పి-డబ్ల్యు-డి మంత్రి డా॥ బి. ఎస్. వేణ్కోబాబు శ్రీరంగోత్సవము చేశారు.

గ్రీడటి సంవత్సరము శంకర రావువీక్లీ వారి ఆశ్చర్యమున ఇటువంటి ప్రదర్శనము పిల్లలకు ఉత్సాహము కలిగించుటకై న్యూఢిల్లీలో జరుపబడినది. ఈ ప్రదర్శనముముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణారావు గారు శ్రద్ధగూపుట వలనను హైద్రాబాదులోని పౌరులు బాలబాలికలు ఉత్సాహవంతులై పాల్గొనుట వల్లను చిత్రలేఖన సంఘము వారినహేయము వల్లను విజయవంతమయినది. ఈ ప్రదర్శనమునకు 4 సం॥ నుండి 16 సం॥ ముప్య వయస్సులో వారు 600 చిత్రలేఖనములను పంపించారు.

రష్యా, జపాన్, చైనా, యూ-కె, కెనడా, అమెరికా, పోలండ్, ఫ్రాన్సు, టర్కీ, జర్మనీ, ఈరాన్, టూ. అఫ్రికా, ఫిలిప్పైను, కెనడా మొదలగు విదేశములనుండి 29 చిత్రలేఖనములు వచ్చినవి.

డా॥ మేల్కోటే మాట్లాడుతూ పైనుదాహరించిన వివిధ దేశముల నుండి చిత్రలేఖనములను రచించిన శ్రీ శంకర్‌ను అభినందించారు చిత్రలేఖనములో వాస్తవికముగా బుద్ధి పుట్టుటకు పిల్లలకు తగిన ప్రోత్సాహము నియాలని ఆయన చెప్పారు. ఈ చిత్రలేఖనము వల్లకళాభిజ్ఞానము పెరిగిందకలదని ఆయన చెప్పారు. మానవ జీవితములో చిత్రలేఖనము యొక్క ప్రాముఖ్యమును గురించి ఆయన వివరించారు.

హైద్రాబాదుకు బాలబాలికల చిత్రలేఖన ప్రదర్శనను ఏర్పాటు చేయుటలో తగినశ్రద్ధను వహించిన హైద్రాబాద్ ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణారావుగారికి హైద్రాబాద్ ఆర్ట్సుసంఘ గౌరవ కార్యదర్శి శ్రీ విశ్వనాథముఖర్జీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రదర్శనమును ప్రజలు బాలబాలికలు ఈ రోజు నుండి ఏప్రిల్ 20వ తేదీవరకు చూచుటకు తగిన ఏర్పాట్లు చేయబడినవి.

(యు-పి-ఐ)

హేతుబద్ధంగా కాశ్మీర్ సమస్యను పాకిస్థాన్ ఆలోచించడం లేదు

ఇష్టం లేకపోతే విడిపోయే పద్ధతి

బెంగాల్-బిహార్ లీనీకరణ చర్చల్లో సిన్హా ప్రతిపాదిస్తారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

పైనుండి నిర్ణయం రుద్దబడినట్లుగా తలపడబడకుండేయికుగాను నేను కాంగ్రెస్ కార్యవర్గం బెంగాల్-బిహార్ లీనీకరణను చర్చించదలచిన పక్ష కార్యవర్గ ప్రతినిధి తెలిపారు.

రేపు ఉదయం ఉభయ రాష్ట్రాల ప్రధానులు సిన్హా, రాయ్‌ల మధ్య యీ విషయమై చర్చలు మరోసారి అహ్మదాబాద్ బసలో జరుగుతాయి. పశ్చిమబంగ్లా మంత్రి పంత్, బెంగాల్ పి-సి-సి- అధ్యక్షుడు అతుల్యఘోష్ కూడా హాజరవుతారు. పంజాబ్-పెప్సు లీనీకరణ ప్రతిపాదికపైని చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది. ఈ ప్రతిపాదికకు డా॥ సిన్హా ఘాత్రిగా అంగీకరించారు గాని డా॥ రాయ్ మాత్రమే ప్రాంతీయ సంఘాలలో అభిప్రాయ భేదాలున్నట్లయితే శాసనసభ తీర్పు ఇవ్వాలిగాని గవర్నరు ఇవ్వరాదని అభిప్రాయపడుచున్నారట. డా॥ సిన్హా రెండు పబ్లిక్ సర్వీస్ కమిషన్లుండాలని, ఇష్టంలేకపోతే ఉభయ రాష్ట్రాలూ విడిపోయే అవకాశం ఉండాలని కూడా రేపు సూచించగలరట.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ రాయ్, బిహార్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీకృష్ణ సింహ పంత్‌ను కలిసి ఆలోచించారు కూడా.

(యు-పి-ఐ)

ఆల్వాల శ్రీ వెంకటేశ్వర దేవస్థానములో శ్రీరామనవమి

కీర్తన సంఘమువారు శ్రీరామ నవమి మహోత్సవము జరుపుతారు. 15 నుండి 21 ఏప్రిల్ వరకు వారికథలు, ఉపన్యాసములు, సంగీతసభలు మున్నగు కార్యక్రమములు జరుగును.

ప్రధానినెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కాశ్మీర్ సమస్యను ప్రస్తుత అయోమయ స్థితిలోనుండి తొలగించి హేతుబద్ధ స్థాయిలో నిలుపడానికే ఇటీవలగా తాను కావించిన కాశ్మీర్ విధాన ప్రకటనలు ఉద్దేశింపబడ్డాయనీ, పాకిస్థాన్ నాయకులూ, పత్రికలూ తాను వెనుకటి వాగ్దానాలను భగ్నం చేస్తున్నానని వాపోతుండడం కాశ్మీర్ సమస్యను హేతుబద్ధంగా ఆలోచించక పోవడంవల్లనేనని నేడు ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటించారు.

ఈనాడు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ కాశ్మీర్ సమస్యకూ, తూర్పు బెంగాల్ సమస్యకూ సంబంధం ఉందనీ, పాకిస్థాన్‌లో నివసించేవారి పరిస్థితులలో శాంతిపరులు పశ్చిమం వలె ఇండియాకు రావడం జరుగుతున్నదనీ తెలిపినట్లు తెలుస్తున్నది.

అమెరికా పాకిస్థాన్‌కు చేసే సైనిక సహాయం, సీటో, బాగ్దాద్ కూటములలో పాకిస్థాన్ చేరిక వల్ల కాశ్మీర్‌పై ఇండియా విధానాన్ని స్పష్టపరచక తప్పిందికాదని నెహ్రూ అన్నారట. కాశ్మీరు విషయంలో ఏ క్రొత్తదారీ తీసుకున్నా మరింత కల్లోలానికి కారణం కాగలదనే మళ్లీ నేను నెహ్రూ అన్నారు. కాలదోషం పట్టిన పాత చర్చలను ఆధారం చేసుకొని కాశ్మీర్ చర్చలు కొనసాగించి లాభం లేదనీ, అయినా కాశ్మీర్‌పై చర్చలకునంసిద్ధమేనని, ఉభయ దేశాలమధ్య కలహం వల్ల రెండు దేశాలూ నష్టపోతాయి కావున స్నేహసంబంధాలనే కాంక్షిస్తున్నానని నెహ్రూ నేను కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తెలియజేశారు. సరిహద్దుల స్పష్టీకరణ జరిగితే సరిహద్దు సంఘటనలు అగగలవని ఆయన అన్నారు.

ఉభయదేశాల సంబంధాలపై ఆలోచనం తెల్లజేశారని తెలుస్తున్నది.

శ్రీ వి. కె. కృష్ణమేనన్ జాతీయ సమావేశంలో తాను యు. ఎన్. లోని వివిధ రాజ్యాల ప్రతినిధివర్గాలతో జరిపిన సమాలోచనలను వివరించారు. (యు-పి-ఐ)

తగినంత ముందుగనే అభ్యర్థుల జాబితా ప్రకటన

నేడే కాంగ్రెస్ కేంద్రఎన్నికల సంఘం సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఇదివరకు వలె కాకుండా ఈ మారు జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ నిలబెట్టడానికి నిర్ణయించిన అభ్యర్థులజాబితా వారు ప్రజలలోకి వెళ్ళి కాంగ్రెస్ ఆదర్శాలను తెలియజెప్పడానికి అనుగుణంగా తగినంతముందుగా ప్రకటింపబడగలదని తెలుస్తున్నది.

అభ్యర్థుల్ని ఎలాఎన్నుకోవాలి, కాంగ్రెస్ జనరల్ ఎన్నికల విధాన మేమిటి మున్నగునంశాలపై రేపు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలకమిటీ సమావేశమై చర్చిస్తుంది. రాష్ట్రాలు, ఢిల్లీకు, లోకసభకు గలనియోజకవర్గాల సమాచారమంతా ఎ-ఐ-సి-సి- కార్యాలయానికి చేరి ఉన్నది. ఇప్పటి శాసనసభ్యులకు వారి తప్పనిసరిగా, వారికి ప్రజలలో ఎంతమేరకు హితత్వం ఉన్నదీ మున్నగు వివరాలు తెలుసుకోడానికై పత్రాన్ని పరిశీలించడం జరుగుతుంది. ఇదేప్రాతిపదికగా కొత్తఅభ్యర్థులు ఎంపికఅవుతారు.

ఈసాయంత్రం కేంద్రఎన్నికల కమిటీ సమావేశమై ఆంధ్ర, సౌరాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు ఎం. పి. గా ఉన్న ఎన్నికకు జాతీయవాది శ్రీ జోగళ్ ధులర్‌ను అభ్యర్థిగా నిలుపనిశ్చయించింది. (యు-పి-ఐ)

నిమ్నజాతుల సంక్షేమ సంఘాల రద్దు

హైద్రాబాద్, ఏప్రిల్ 15

హైద్రాబాద్ ప్రభుత్వం హరిజన సంక్షేమసలహాసంఘం, ట్రైబల్ సలహాసంఘం, వర్గవాడిల్లలసంఘం! వెనుకబడిన తరగతులసలహాసంఘం, మాజీ నేరస్థజాతుల సలహా సంఘాలను రద్దుచేసింది.

పై సలహాసంఘాల పనుల్ని నిర్వహించడానికి ప్రభుత్వం 26 మంది అధికార సభ్యులతో సాంఘిక సేవా సలహాసంఘాన్ని పునర్నిర్మించింది.

రష్యా ఏర్పాటు చేస్తానన్న అణుశక్తికాగార నిర్మాణం మరణశాసనమౌతుందనీ, బిలియన్ కన్నా దాని కన్న 2 కోట్ల తక్కువ వ్యయము రష్యా కష్టపడానికి అవుతుందనీ లోహియా అన్నారు.

మొట్టమొదటిసారిగా నెహ్రూకు డా॥ లోహియా అభినందనలు

కాశ్మీర్ సమస్యపై ఇంతధైర్యం చూపుతారని తాననుకోలేదట!

హైద్రాబాద్, ఏప్రిల్ 15

సోషలిస్టు నాయకుడు డా॥ రాం మనోహర్‌లోహియా మొట్టమొదటిసారిగా కాశ్మీరుయీ విషయమై ప్రధానినెహ్రూను అభినందించారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైటు అక్కరలేదని ఏమాత్రం చెప్పకుండా వస్తుంతస్థితిని అంగీకరించకుండా, ధృఢంగా ప్రధాని నెహ్రూ చెప్పగలిగినందుకు లోహియా, అభినందిస్తూ నెహ్రూ ఇంత ధైర్యంచేస్తారని నేననుకోలేదు, ఇది పొరపాటే నన్నారు.

ప్లెబిసైట్ తీసుకున్నప్పుడు జనవాక్యం ఇండియా పరమైతే పాకిస్థాన్ తెలియనీ దానిని రెట్టింపు చేస్తుంది, కాక జనవాక్యం పాకిస్థాన్ పరమైతే ఆసియాలో ముస్లిమాదం పెచ్చుమీరుతుందని లోహియా ప్రస్తావిస్తూ కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలన్నా, ఇండియా యీ పాకిస్థాన్ల ముఖ్య కొన్ని సాధారణ సిద్ధాంతాలపై ఒడంబడికలు అంగీకారాలు కుదరాలన్నా ఇరు దేశాలూ కూడా అక్రరాజ్యాలలో కూడిన తమ అంతర్జాతీయ బాంధవ్యాలను గూర్చి బెంగపెట్టుకొని ఆలోచించడం మానాలనీ ఉపన్యాసాలలో విదేశీ సహాయాన్ని నిరసిస్తూ నిజానికి అంగీకరించే పద్ధతి విడిచి పుచ్చాలనీ అభిప్రాయం వెల్లడించారు.

నేడు డా॥ లోహియా పాకిస్థాన్‌ను తన యజమానిని కాదనీ, మరో యజమానిని చేరగల హక్కు కూడాలేని జాతిగ (కింద, ఇండియాను ఇష్టంలేకుంటే మరో యజమానిని ఏరుకోగల స్వాతంత్ర్యము ఉన్న సేవకునిక్రింద పోల్చారు. ఒక ప్రశ్న కాయిన జవాబిస్తూ కొందరనుకుంటున్నట్లు ఇండియా రష్యా ఆధీనంలో లేదనీ, ఇంకా ఆయుధాల కొనుగోలు వ్యవహారాలలో అమెరికా బ్రిటన్‌లమీదే ఆధారపడి ఉందనీ అన్నారు రష్యా ఇండియాకు మేలేదైనా చేస్తున్నదంటే దాని జాతీయ విధానాన్ని అనుసరించే చేస్తున్నదని అయిన అన్నారు. బ్రిటన్‌కన్న రష్యా ఇండియాకు ఎక్కువ సహాయం చేస్తుందని అన్నారు.

విశ్వనాథముఖర్జీ కృతజ్ఞతలు తెలిపారు.

(యు-పి-ఐ)

చోట్లకూడా సత్యాగ్రహం సాగుతున్నది.

శాసనసభలో ఎస్. ఆర్. బిల్లు దర్పించేసమయంలో ఢిల్లీకి కూడా సత్యాగ్రహులబృందం పంపాలని నిశ్చయించబడింది.

(యు. పి. ఐ)

సామ్యవాద సమాజ స్థాపనాదర్శ స్థిరీకరణ

కాంగ్రెస్‌నియమావళిలో ప్రథమ నిబంధనసవరణకు కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కాంగ్రెస్ ఆదర్శం సామ్యవాద సమాజ నిర్మాణమేనని స్పష్టీకరిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ నిబంధనావళిలోని ఆదర్శానికి సంబంధించిన నిబంధనను సవరించడానికి యీ ఉదయం సమావేశమైన కార్యవర్గం నిబంధనావళి ఉపసంఘం నివేదికను ఆమోదించింది. ఈసవరణ ప్రకారం నిబంధనావళిలోని మొదటి నిబంధనలో గల కోఆపరేటివ్ కామన్వెల్తు పదానికి ముందు సోషలిస్టుఅన్న పదం చేరుస్తారు.

ఈ నిర్ణయాన్ని బాగా 2,3 తేదీలలో బొంబాయిలో సమావేశమయ్యే ఎ-ఐ-సి-సి- ముందు ప్రతిపాదిస్తారు.

పూర్తికాలపు కాంగ్రెస్ కార్యకర్తల కెడర్ శాఖదాన్ని ఏర్పాటు చేయాలనీ, మొదట 50 నుండి 100 మందితో ఢిల్లీలో శిక్షణ శిబిరం నిర్వహించాలనీ కూడా నేడు కార్యవర్గం నిర్ణయించింది. ఈ శిక్షణ 6 నెలలుంటుంది, మిగిలిన రెండు నెలలు కమ్యూనిటీ ప్రాజెక్టు, నిర్మాణాత్మక కేంద్రాలలో గడుపవలసి ఉంటుంది. మిగిలిన పాల్గొనేవారిలో కాంగ్రెస్ చరిత్ర, ఆర్థిక శాస్త్రాల అవగాహన, కాంగ్రెస్ రాజకీయక సిద్ధాంతాలు, నిర్మాణ కార్యక్రమం, విదేశాంగ విధానం, క్రమశిక్షణ, కార్యాలయాల నిర్వహణ మున్నగు అంశాలను అవలంబించడం జరుగుతుంది.

దేశంలో చిన్న పెత్తాల పాదుపు ఉద్యమం అభివృద్ధికి తెలిపానికొక కేంద్రసలహాసంఘం ఏర్పాటును కూడా కార్యవర్గం ప్రభుత్వానికి సలహా ఇవ్వదలిచింది.

ఈ ఉదయం 9 గంటలకు ప్రధాని నెహ్రూ యింట కార్యవర్గం సమావేశమై 4 గంటలపాటు చర్చించింది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సందర్భంగా ఉపసంఘం తన నివేదికలో పిల్లలు కానుకలు చదివించే అవసరాలన్నవు స్టాంపులే పేపర్సు సర్టిఫికెట్లను చదివించాలని సూచించింది కూడా. ఈ సర్టిఫికెట్లను సంతాపంచి పద్ధతిని క్లుప్తపరచి గ్రామాలలో కూడా విస్తరింపచేయాలని సూచించింది. పి-సి-సి-లు ఇతర నిపుణులనుండి సూచనలు కూడా ఆహ్వానింపబడ్డాయి.

సాయంత్రపు చర్చలు

ఈ సాయంత్రం మళ్ళీ కార్యవర్గం సమావేశమైనప్పుడు ప్రధాని నెహ్రూ, పి. వి. కృష్ణమేనన్, శ్రీ ఢేబర్, శ్రీ కేస్కార్ పాల్గొనులు మాట్లాడారు. సాయంత్రము చర్చలు మూడు గంటలు సాగాయి.

సాయంత్రంకూడా కార్యవర్గం బెంగాల్-బీహార్ లీనీకరణనుగూర్చి ప్రస్తావించినట్లేదు. బహుశా ఆ సమస్య ఉభయ ప్రధానుల చర్చలకు వదలివేయబడినట్లుంది.

కార్యవర్గం ఫిల్మ్ సెన్సార్ బిల్లు గురించి కూడా చర్చించి, దేశీయ విదేశీయ చిత్రాలపట్ల కఠినంగా సెన్సారీ బంధనలు అమలుపరచాలని దేశీయ చిత్రాలను సినిరియో స్థాయిలోనే సెన్సార్ చేయాలని సిఫారసు కావించింది. ఈ చర్చలకు కేంద్ర మంత్రి శ్రీ కేస్కార్ ప్రత్యేకాహ్వానంపై హాజరయ్యారు.

కాంగ్రెస్ కార్యవర్గం బొంబాయిలో జూన్ 1న సమావేశమైనప్పుడు ఎస్. ఆర్- సి. సిఫారసులు అమలునకు చెందిన సమస్యలు చర్చకు వస్తాయి.

(యు-పి-ఐ.)

మహారాష్ట్ర సత్యాగ్రహం

ప్రథమ స్థానం బెల్గాముది

పూనా, ఏప్రిల్ 15

సంయుక్త మహారాష్ట్ర జాతీయ సత్యాగ్రహం మార్చి19న ప్రారంభమైన నాటి నుండి యిప్పటివరకు దాదాపు మూడు వేల మంది అరెస్టయ్యారు. అన్నిచోటకన్న ఎక్కువగా సత్యాగ్రహులు అరెస్టయిన బెల్గాంలో (514 మంది) తర్వాత స్థానం బొంబాయికి లభించింది. (500 మంది) నాగపూర్ మున్నగు

ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

పెషావర్, ఏప్రిల్ 15

ఇక్కడకు ఈ రోజున చేరిన కాబూల్ రేడియో వార్తలనుబట్టి ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర తూర్పు భాగములలో భీకరంగా భూమి కంపించిందని దాని ఫలితముగా కాల మంది ప్రజలు చనిపోయి ఉంటారని తెలుస్తున్నది.

దీనివల్ల గణనీయమైన నష్టము జామియు కొండల దగ్గరగా నున్న దాదాపున శాంతిపురములో కలిగినదని రేడియోవార్త. పైజాబాద్, దాపామ్, పాఖనాన నగరములలో ఎక్కువగా నష్టము కలిగినదట.

కాబూల్, ఖానాబాద్ పరిసర ప్రాంతములలోనున్న గ్రామములలో భూమి కంపించిందగాని అంత తీవ్రముగాలేదు. (యు-పి-ఐ)

మహారాష్ట్ర సత్యాగ్రహం

ప్రథమ స్థానం బెల్గాముది

పూనా, ఏప్రిల్ 15

సంయుక్త మహారాష్ట్ర జాతీయ సత్యాగ్రహం మార్చి19న ప్రారంభమైన నాటి నుండి యిప్పటివరకు దాదాపు మూడు వేల మంది అరెస్టయ్యారు. అన్నిచోటకన్న ఎక్కువగా సత్యాగ్రహులు అరెస్టయిన బెల్గాంలో (514 మంది) తర్వాత స్థానం బొంబాయికి లభించింది. (500 మంది) నాగపూర్ మున్నగు

తగినంత పరిమాణ ద్రవ్యములు వినియోగదారులకు ఉపయోగించు రంగులు అన్ని క్రియ నిరక విస్కుటు కన్నుకోసరి ఎలెక్ట్రిక్ బాటర్స్ మొదలగునవి

భారత రైల్వేల నూటమూడు సంవత్సరాల సేవ, ప్రగతి

స్వయంపోషకత్వ సాధనకై రైల్వేలకృషి

శ్రీ పి. సి. ముఖర్జీ

(ఇంజనీరింగుశాఖ సభ్యుడు, రైల్వేబోర్డు)

ఇండియాలో తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలో రైలుపెట్టెల ఉత్పత్తి ఏడాదిసగటున 350 నుంచి 8708, గూడ్సుపెట్టెల ఉత్పత్తి 4000 నుంచి 14,500కు పెరిగింది. ఈ ప్రశంసనీయమైన అభివృద్ధి రైలుఇంజనుల ఉత్పత్తి విషయంలోకూడా ద్యోతకమైంది. రైల్వేశాఖవారి ప్రోత్సాహంవల్ల దేశంలో అనేక కొత్తరకాలఉత్పత్తులు ప్రారంభమైనాయి. ద్వితీయ ప్రణాళికకంద ఇతోధికమైన మహత్తర కార్యాలను నిర్వహించవలసి వుంది.

స్వయంపోషకత్వ సాధనకై భారతీయరైల్వేలు ప్రారంభించిన ప్రయత్నాలు త్వరితగతిని పురోగమిస్తున్నాయి. నిజానికి యీవిషయంలో సాధించిన పురోగమనం చాలాప్రశంసనీయమైనదని అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు.

ఈరంగంలో ఇంతవరకూ జరిగిన కృషిని సమీక్షించి, భవిష్యత్తులనుకొన్నవడం చాలా ప్రోత్సాహజనకంగా ఉండకమానదు. యంత్రాగారాలస్థాపన, వాటి పూర్వాపరాలను కూడా యీసందర్భంలో కొంత ఉదాహరించడం అవసరం.

బహుళ ఇండియాలో రైల్వేశాఖకున్నంతటి విస్తృతమైన పారిశ్రామికవ్యవస్థ మరే యితరశాఖకు గాని లేదా పరిశ్రమకుగాని లేదని చెప్పవచ్చును. రైల్వేశాఖవారి నమూనాల తయారీకి, పరీక్షలకు, పరిశోధనలకు దేశంలో ఒక బ్రహ్మాండమైనవ్యవస్థ ఏర్పడిస్తుంది. ఈరకమైన కృషి రైల్వేశాఖకు ప్రాణప్రదమైంది గతంలో యీకృషి ఇండియాలో చాలాచిన్న ఎత్తునమాత్రమే సాగుతూ వుండేది. ఈకార్యక్రమాన్ని చాలవరకు లండన్‌లోని కన్సల్టింగు ఇంజనీర్లనిర్వహిస్తూఉండేవారు.

స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరం రైల్వేశాఖ వారు మున్ముందుగా తీసుకొన్న చర్య ఏమిటంటే-పరిశోధన, ప్రమాణీకరణ వ్యవస్థలను ఏ విధంగా ఎంతమేరకు అభివృద్ధి పరచవచ్చునో జాగ్రత్తగా పరిశీలించడం. ప్రభుత్వం ఆ తర్వాత పై చెప్పిన కన్సల్టింగు ఇంజనీర్లతో కాంట్రాక్టును రద్దుచేసి, స్వదేశంలోనే అనువైన వ్యవస్థను నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. రైల్వేశాఖలో స్వయం పోషకత్వ సాధనకూ, సాంకేతిక నైపుణ్య సంపాదనకూ అవినాభావ సంబంధం ఉంది. సాంకేతిక విజ్ఞానం సమృద్ధిగా లభించినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి వీలవుతుంది.

పరిశోధనలు—సాంకేతిక నైపుణ్యము

గతంలో పరిశోధనలకు సంబంధించినంతవరకు చాలా ప్రశంసనీయమైన కృషి జరిగింది. కాని 1953 లో రైల్వే పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పడంతో యీ కృషికి ఒక నిర్దిష్టమైన ప్రాతిపదిక ఏర్పడింది. పరిశోధనాలయాల ప్రయోజనం కొంతకాలం మీకగాని తెలియదు. అయినా, యీ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పి కొద్దికాలమే అయినప్పటికీ, అప్పుడే యిక్కడ అనేక ముఖ్య సమస్యలను గురించి పరిశోధనలు జరుపడం సంతృప్తికరంగా జరగటం నూతన వహమైన విషయం. వీటిలోనుంచి త్వరగా రైల్వేలకు సంబంధించిన వివిధ విషయాలలో సాంకేతిక విజ్ఞానాన్ని సంపాదించడం అవసరం. దీనికి యీ అంశానికి అధికారులచే ఎక్కువ ప్రాముఖ్యం యివ్వబడింది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా అన్ని విషయాలలోనూ స్వయంపోషకత్వం సాధించడం అసంభవం. అయితే జీవన ప్రమాణాలను నిలబెట్టడానికి అనువైన స్థాయికి మాత్రం వీలైనన్ని విషయాలలో పురోగమించాలి.

మనం రైల్వే పరిశ్రమను అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నామంటే, ఆర్థికాభివృద్ధి సాధనకు కూడా సహాయపడుతున్నామన్నమాట.

స్వయం పోషకత్వం అంటే?

స్వయం పోషకత్వం అంటే ఏమిటి? గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎల్లలుండే ప్రాతిపదికన వర్ణిస్తే, ఎల్లలుండికోట్ల సంతృప్తిపడేట్లయితే, స్వయం పోషకత్వం సాధించడం సులభమే కావచ్చు. కాని మన ప్రధాన మంత్రి ఇదివరలో అనేకసార్లు నొక్కి చెప్పినట్లు అట్టి దశలో మన స్వాతంత్ర్యమే విశిష్టమై పోతుంది. భారతదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా సాంకేతిక విజ్ఞానాన్ని సాధించాలని మన ప్రధాన మంత్రి అనేకసార్లు హెచ్చరిక చేశారు. దేశంయొక్క ఐక్యత, దేశంయొక్క మనుగడ వీటిమీదనే ఆధారపడి ఉంది. ఈ దృష్టితో యీ వ్యవహారాన్ని పరిశీలించినట్లయితే, పరిశోధనకూ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ప్రాముఖ్యం యివ్వాలో తెలియపడుతుంది.

రైల్వేశాఖలో ఇతః పూర్వం సాధించిన అభివృద్ధికి మరో తార్కాణం ఏమిటంటే, భారతీయ ప్రమాణ నిర్ణయ సంస్థ, ఏర్పడడానికి ముందే భారతీయ రైల్వేశాఖ వారు కొన్ని ప్రమాణాలు నిర్ణయించుకొని వాటిని అమలు జరుపుతూ ఉండేవారు. దరిమిలాను భారతీయ ప్రమాణ నిర్ణయ సంస్థ ఏర్పడినప్పుడు వారు కూడా చాలవరకు పూర్వోక్త ప్రమాణాలనే అవలంబించారు.

రైలు పెట్టెల ఉత్పత్తి

ఇక మున్ముందుగా ఇంజన్లు రైలు పెట్టెల ఉత్పత్తి విషయంలో సాధించిన అభివృద్ధిని పరిశీలిద్దాం. రైలు పెట్టెలకు సంబంధించినంతవరకు పరిస్థితి వాటిని మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరమేమీ లేదు. లేకపోతే అసలు కావలసినంతగా అనుగుణంగా తక్కువ బరువుగల ఏకాండపు రైలు పెట్టెలను ప్రవేశపెట్టడం అవసరం. తద్వారా రైలు పెట్టెలను ప్రవేశపెట్టడంవల్ల బరువు తగ్గడమే కాకుండా ప్రయాణాలు సంభవించినప్పుడు అనూహ్యాలకు కూడా తట్టుకోగలుగుతాయి.

ఈ ప్రకారంగా మద్రాసు పద్ద ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి పన్నాలు ప్రారంభమైనాయి. అక్టోబరులో యీ ఫ్యాక్టరీలో ప్రథమ పర్యాయంగా రైలు పెట్టెను నిర్మించి ఫ్యాక్టరీనుంచి విడుదల చేశారు. తొలి ప్రణాళిక క్రింద గడచిన కొలది నెలలో 10 రైలు పెట్టెలు నిర్మించబడ్డాయి.

ప్రణాళిక ప్రారంభం కావడానికి పూర్వం ఏడాదికి 350 రైలు పెట్టెలు ఉత్పత్తి అయేవి; కాగా ప్రణాళికా కాలంలో ఏడాదికి సగటున 870 రైలు పెట్టెలు చొప్పున ఉత్పత్తి అవుతున్నాయి. ఈ రైలు పెట్టెలను నిర్మించడంలో సాధ్యమైనంతవరకు స్వదేశంలోని ముడిసరుకే వినియోగించబడుతోంది. కొత్తరకం 8 వ తరగతి రైలు పెట్టెలో ఇదివరకున్నా ఎక్కువ సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. అందువల్ల వీటి నిర్మాణం వ్యయప్రయాసలతోకూడిన పనిగా తయారైంది. ప్రస్తుతపు రైలు పెట్టెలలో పంకాలు, నీళ్లమైన సీట్లు, మరుగుదొడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

గూడ్సు పెట్టెల ఉత్పత్తి

ఇక గూడ్సు పెట్టెల విషయంలో ఉత్పాదనశక్తి చాలా అభివృద్ధి అయింది. ఇదివరలో నాలుగు కంపెనీలు కలిసి మొత్తం ఏడాదికి సుమారు 4,000 వాగన్లను ఉత్పత్తిచేసేవి. కాని ఇటీవల కొత్త కంపెనీలను నెలకొల్పడంతో తొలి ప్రణాళిక చివరి సంవత్సరంలో ఉత్పత్తి అయిన వాగన్ల సంఖ్య 14,500 వరకు పెరిగింది యంత్రసామగ్రి, ముడిసరుకు సులభంగా ఉన్నప్పటికీ, అనతికాలంలోనే యీ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించబడింది. పారిశ్రామిక సంస్థలు ప్రశంసనీయంగా కృషిచేశాయనడం నిస్సందేహం. కాకపోతే యీ కృషిలో రైల్వేలు ప్రత్యేకంగా తోడ్పడి ఉండకపోయివట్లయితే పారిశ్రామిక సంస్థల ప్రయత్నాలు ఇంత జయప్రదం అయి ఉండేవి కావు.

రైలు ఇంజన్లు

పోతే యీక అన్నిటికంటే ముఖ్యమైన రైలు ఇంజన్ల ఉత్పత్తి విషయం చూద్దాం. అజ్మీర్ జమాల్పూరు రైల్వేయంత్రాగారాలలో ఆవిపాదడగా ఇంజన్లు ఏటికొద్దిగా ఉత్పత్తి చేయబడుతూ వచ్చినా, ఉత్పత్తి మొత్తంమీద చాలా స్వల్పమని చెప్పాలి. అజ్మీర్ యంత్రాగారంలో మీటరుగేజి రైలు ఇంజన్లు, అమలాపూర్ రైల్వే యంత్రాగారంలో చిన్నరకం బ్రాడ్‌గేజి ఇంజన్లు ఉత్పత్తి చేయబడేవి.

1922 లో పెన్సులర్ లోకోమోటివ్ వర్క్సు ఒక రైలు ఇంజను యంత్రాగారాన్ని నెలకొల్పడానికి పూనుకొన్నది; కాని దరిమిలాను ఆ యంత్రాగారానికి పింగ్రూపుకు వర్క్సు అని నామకరణం చేయబడింది. 1945 లో ఈ యంత్రాగారం టాటా కంపెనీ వారికి బదిలీ చేయబడింది; జమ్షెడ్పూర్‌లోని యీ యంత్రాగారానికి ఇప్పుడు టాటాలోకోమోటివ్ అండ్ ఇంజనీరింగు వర్క్సు అని పేరు పెట్టారు.

రైలు ఇంజన్లను, బాయిలర్లనుతయారుచేయాలని టాటాకంపెనితోకుదుర్చుకొన్న ఒప్పందంలో పేర్కొనబడింది. అయితే వారు మొదట్లో కొద్దిగా లోటర్లను, తరువాత బాయిలర్లను ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. 1953లో యీ యంత్రాగారములో మొదటి రైలు ఇంజను ఉత్పత్తి అయింది. తొలి ప్రణాళిక క్రింద యీ ఫ్యాక్టరీలో మొత్తం 160 ఇంజనులు ఉత్పత్తి చేయబడ్డాయి.

ఇవి అన్నీ బ్రా. గేజ్. బ్రా. తరగతులకు చెందిన మీటరుగేజి రైలు ఇంజనులు.

ఇలా ఉండగా రైల్వే అధికారులు తమంతట తాము ఒక రైలు ఇంజను ఉత్పత్తి యంత్రాగారాన్ని నిర్మించడానికి పూనుకొన్నారు. ఈ యంత్రాగారాన్ని మొదట కాంచ్రపరాలో నెలకొల్పాలనుకోవడం, దరిమిలాను మిహిజమ్‌కు మార్చడం జరిగింది. 1948 లో ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమయింది. 1950 లో మొదటి రైలు ఇంజను తయారైంది. ప్రాజెక్టు 1952 లో పాక్షికం పూర్తి అయింది. తొలి పరిణామిక కాలంలో మొత్తం 350 ఇంజనులు ఉత్పత్తి అవుతాయని అంచనా. ఇక్కడ పెద్ద రకపు డబ్ల్యు. జి. బ్రాడ్‌గేజ్ రైలు ఇంజనులు ఉత్పత్తి చేయబడుతున్నాయి.

రైల్వేల యీ స్వయంపోషకత్వ సాధనకృషి ఫలితంగా చిత్తరంజన్‌లో బ్రహ్మాండమైన పారిశ్రామిక నగరం అవతరించింది. కార్మికుల వేతనాల విషయంలో తారతమ్యాలను వీలు అయినంతవరకు తగ్గించి, కార్మికులకు సరియైనశిక్షణ ఇచ్చి, కనీస వసతి సౌకర్యాలు కల్పించినట్లయితే, అట్టి పారిశ్రామిక సంస్థ సర్వవిధాలా జయప్రదం అయితీరుతుందనడానికి చిత్తరంజన్ యంత్రాగారమే ప్రముఖ నిదర్శనం. ఇందులో ఉన్న మరో విశేషం ఏమిటంటే, చిత్తరంజన్ యంత్రాగారం నమూనా తయారు చేసింది, ఫ్యాక్టరీని నిర్మించింది భారతీయ ఇంజనీర్లే. అయితే యంత్రాలను నడిపించడంలో శిక్షణ యివ్వడానికీ, ఉత్పత్తి విషయాలలో సలహాలు యివ్వడానికీ, పని ప్రమాణాలను నిర్ణయించడానికీ కొంతమంది విదేశీ సాంకేతిక నిపుణులను కూడా నియమించకపోలేదు. అయితే కార్యనిర్వహణ మాత్రం భారతీయుల చేతిమీదుగానే జరుగుతూ వచ్చింది. పరిశోధన ప్రణాళిక క్రింద చిత్తరంజన్‌లో భారతీయ రైల్వే కార్మికులు ప్రదర్శించిన పనిపాటవం నిజంగా నిరుపమానమైంది.

ఇతర రంగాలలో స్వయం పోషకత్వం

రైలు ఇంజన్లు, ప్రయాణీకుల పెట్టెలు, సరుకుపెట్టెలఉత్పత్తి విషయంలోనే కాకరైల్వేశాఖ ఇతర అనుషంగిక పరిశ్రమల అభివృద్ధివిషయంలోకూడా అపారంగా తోడ్పడింది: చక్రాలు, రైలుఇంజనుఖండికర్లు, బాయ్యాలర్లు పరికరాలు, రైల్వేదీపసామగ్రి, బ్యాటరీలు, బెల్టింగు పీగ్నలీ పరికరాలు, స్టైఫుక్, కారేజి ఫ్లోరింగు, వినోలియమ్, నీళ్లకు శుద్ధరంగులు, రంగులబ్రష్‌లు మొదలైన వాటిని తయారుచేసే పరిశ్రమలుతమే కం రైల్వేశాఖ ప్రోత్సాహపోషణల వల్ల ఏర్పడ్డాయి.

ఇకపోతే రైలుపెట్టెలకు రోలుకట్టేందుకు కయారుచేసే పరిశ్రమకు ప్రస్తుతం ప్రోత్సాహం ఇవ్వబడుతోంది. అంతేకాక రైళ్ళలో ఉపయోగించే దైనందిన వస్తువులను స్వదేశంలో ఉత్పత్తిచేయడానికికూడా కృషిజరుగుతోంది. వీటిలో సన్నిరకాల యంత్రసామగ్రిని స్వదేశంలోనే ఉత్పత్తి చేయడానికి వీలుగా, రైల్వేఅధికారులు ఆయంత్రసామగ్రి ప్రమాణాలను నమూనాలను పరిశీలిస్తున్నారు.

ఇంతవరకు మనంసాధించిన పురోగమనం సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ, ద్వితీయప్రణాళికక్రింద యీకృషిని నిర్వహించవలసినకర్తవ్యం గురుతరమైంది. రైల్వేలకు కావలసిన వివిధ రకాలసామగ్రిని ఇండియాలోనే ఉత్పత్తి చేయడానికల మార్గాలను అన్వేషించి తగుసలహాలు యివ్వగలందులకై రైల్వేశాఖ త్రి, పక్షప్రత్యేకసంఘాన్ని నియమించారు. శ్రీ జి. బి. లోటన్ అధ్యక్షతక్రింద నియమింపబడిన యీ సంఘం ఇంకొందరి సంవత్సరం ఫిబ్రవరిలో పనిప్రారంభించింది వారి అంతిమ నివేదికకోసం ప్రభుత్వం నిరీక్షిస్తోంది.

దేశంలో ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి తోడ్పడే ఏ పథకాలనైనాసరే రైల్వేశాఖవారు సర్వవిధాలా ప్రోత్సహిస్తారు. దేశంలో సర్వతోముఖమైనపారిశ్రామికాభివృద్ధికి కృషి సంతోషించదగినదే. ఇదిగా పారిశ్రామిక సంస్థలతోపాటు సాంకేతిక శిక్షణ, ఇంజనీరింగు కళాశాలలు మొదలైనవి విరివిగా నెలకొల్పడం అవసరం.

రైల్వేశాఖవారు ఒకవంక స్వయంపోషకత్వంకోసం కృషిచేస్తూ, మరోవంక ప్రజలకు రవాణా సౌకర్యాలను కూడా సమృద్ధిగా కల్పించడానికి కృషిచేస్తున్నారు.

స్వదేశీయ, విదేశీయ రైల్వేల తారతమ్యాలు

శ్రీ ఎల్. వి. నటేశన్,

(రైల్వే మంత్రిత్వశాఖ, ఆర్థిక సలహాదారు)

[భారతీయ రైల్వే వ్యవస్థ ఆసియాలోకెల్లా బృహత్తరమైనది, ప్రపంచంలోని పెద్ద రైల్వేలలో నాల్గవది. అంతేకాక, ప్రపంచము మొత్తంమీద ప్రభుత్వపరం చేయబడిన పెద్ద రైలుమార్గాలలో ద్వితీయస్థానాన్ని అలంకరిస్తుంది. మన రైల్వేవ్యవస్థ యీ దృష్ట్యా చూస్తే పెద్దదే అయినా, అనేక విషయాలలో వెనకబడి వుంది. ఇండియాలో సగటున ప్రతి లక్ష జనాభాకు లేదా వెయ్యి చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రాంతానికి ఎన్ని మైళ్ళ పొడవున రైలుమార్గాలు ఉన్నాయి? ప్రయాణ విషయంలో భారతీయుల అలవాట్లకూ, విదేశీయుల అలవాట్లకూ గల తేడా ఏమిటి? ఈ మొదలైన వివిధ విషయాలను గురించి యీప్రత్యేకవ్యాసంలో ప్రస్తావించడమైంది.-సం॥]

మొత్తం 34,705 మైళ్ళ పొడవు గల రైలుమార్గాలలో భారతీయ రైల్వే వ్యవస్థ ఆసియాలోని రైలుమార్గాలలోకెల్లా అగ్రగణ్యమైనదేకాక, ప్రపంచంలోని పెద్ద రైలుమార్గాలలో నాల్గవదిగా గణనీయమైంది.

ప్రైవేటు కంపెనీల ఆజమాయిషీక్రింద నిర్వహించబడుతున్న 550 మైళ్ళ పొడవుగల నన్నరైలు మార్గాలు మినహా దేశంలో తక్కిన రైలుమార్గాలన్నీ ప్రభుత్వపరంగానే నిర్వహించబడుతున్నాయి.

జాతీయం చేయబడిన ప్రపంచ రైల్వేలలోకెల్లా రష్యా రైల్వేవ్యవస్థ మొట్టమొదటిది అయితే, భారతీయ రైల్వే వ్యవస్థ ద్వితీయ గణ్యమైనది. ఇక ఆసియాలోని రైలుమార్గాలలో భారతీయ రైల్వే అగ్రస్థానాన్ని అలంకరిస్తుంది. చైనా, జపాను రైల్వేలకు వరునగా ద్వితీయ, తృతీయ స్థానాలు లభిస్తాయి.

భారతీయ రైల్వేలకు విదేశీయ రైల్వేలకు పరిమాణంలోగల తారతమ్యాలు యీ దిగువ పట్టికనుబట్టి వ్యక్తమౌతవి. (ఇవ్వబడిన సంఖ్యలు మైళ్ళ పరిమాణం)

ఇండియా 34,705, కెనడా 41,158, జపాను 12,456, అమెరికా 2,24,816, చైనా 19,000, దక్షిణ ఆఫ్రికా (1953-54) 13,413, బర్మా 1,787, ఫ్రాన్సు 25,600, పాకిస్థాన్ 7082, ఆస్ట్రేలియా (1953-54) 26,633, బ్రిటన్ 19,151.

దేశ వైశాల్యాన్నిబట్టిగాని, జనాభాను బట్టిగాని చూస్తే, భారతీయ రైల్వేల అభివృద్ధి ఉండవలసినంతగా లేదని విదితమౌతుంది.

దేశం విస్తీర్ణాన్నిబట్టి లెక్కవేస్తే, నగటున వెయ్యి చదరపు మైళ్ళ భూభాగానికి 27 మైళ్ళ రైలుమార్గం మాత్రమే ఉంది. కాని అమెరికాలో 74 మైళ్ళు, బ్రిటన్‌లో 204 మైళ్ళు, కెనడాలో 12 మైళ్లు, ఫ్రాన్సులో 120 మైళ్లు, జపానులో 87 మైళ్ళ పొడవున రైలుమార్గాలు ఉన్నాయి. దేశ జనాభాకు, రైల్వేల పొడవుకూ గల నిష్పత్తిని కూడా ఒక కొలమానంగా తీసుకోవచ్చును.

ఈ లెక్కన ఇండియాలో నగటున ఒక లక్ష జనాభాకు 9 మైళ్ళ పొడవు గల రైలు మార్గం మాత్రమే ఉంది. అమెరికాలో 138, బ్రిటన్‌లో 37, కెనడాలో 272, ఫ్రాన్సులో 60, జపానులో 14 మైళ్ళ పొడవుగల రైలు మార్గాలు ఉన్నాయి.

అయితే ప్రయాణీకుల రవాణా నరుకు రవాణాల దృష్ట్యా మాత్రము భారతీయ రైల్వే యితర దేశపు రైల్వేలకు ఏమాత్రం తీసిపోదనడానికి యీ క్రింద పేర్కొన్న వివరాలే తార్కాణం. 1954-55 వ సంవత్సరపు (వేలలో) లెక్కలివి.

దేశం	ప్రయాణీకులు	ప్రయాణీకులు మైళ్ళు	టన్నులు	టన్నులు మైళ్ళు
ఇండియా	1,300,224	38,649,312	115,117	27,018,637
బ్రిటన్	991,193	20,712,000	283,498	22,089,787
కెనడా	77,388	2,753,951	133,544	56,550,048
అమెరికా	439,356	29,286,008	2,297,996	549,258,800
ఫ్రాన్సు	500,300	16,509,801	166,528	25,404,036
జపాను	3,546,995	51,919,012	147,152	24,717,872
దక్షిణఆఫ్రికా	275,039	ఈ వివరం	62,445	15,234,600

లభ్యం కాలేదు.

జపాను జాతీయ రైల్వేలలోమాత్రం ఇండియాలోకన్నా రైలు ప్రయాణీకులసంఖ్య అధికం. అమెరికా, కెనడాలలో రైలుప్రయాణీకుల సంఖ్య తక్కువగా ఉండడానికి కారణం ఆ దేశాలలో బస్సు, కారు ప్రయాణీకులు ఎక్కువకావడమేనని తెలుస్తున్నది. సరుకు రవాణా విషయంలో (దక్షిణ ఆఫ్రికాలోని దేశాలుమినహా) యితరదేశాలకంటే ఇండియా ఎంతో వెనుకబడిఉంది. ఇండియాలో పరిశ్రమలు తగినంతగా అభివృద్ధికాకపోవడమే దీనికుకారణం.

1954-55 లో ఏడాది మొత్తం మీద మనిషిఒక్కంటికి సగటున 103 మైళ్లు ప్రయాణంచేశారని, బ్రిటనులో 408 మైళ్ళు, జపానులో 599 మైళ్లు, ఫ్రాన్సులో 385 మైళ్లు, అమెరికా కెనడాలలో వరునగా 100,181 మైళ్లు ప్రయాణంచేశారని లెక్కలవల్ల తెలుస్తోంది. ఇక సరుకు రవాణావిషయంలో భారతీయ రైల్వేలు మనిషి ఒక్కంటికి 72 టన్ను మైళ్లుమాత్రమే సరుకు రవాణాచేశాయి. కెనడాలో 3,722 టన్ను మైళ్లు అమెరికాలో 3,382 టన్ను మైళ్లు సరుకురవాణా చేయబడింది. బ్రిటన్, ఫ్రాన్సు, జపాను దక్షిణఆఫ్రికాలలో నగటున వరునగా 435, 593, 285, 1,158 టన్ను మైళ్ళసరుకు రవాణా చేయబడింది.

సరుకు రవాణా విషయంలో భారతీయ రైల్వేలో యింకా ఎంతఅభివృద్ధిని సాధించవలసిఉన్నదీ దీనినిబట్టి వ్యక్తమవుతుంది.

ప్రయాణాలు

ఇకపోతే రైలుప్రయాణాలమీద అయాదేశాలలో నగటున మనిషిఒక్కంటికి ఆదాయంలో ఎంత వెచ్చిస్తారో పోల్చిచూడడం అప్రస్తుతంకాదు.

(ఇక్కడి పట్టిక వ్యాసాంతమునకు 6, 7 కాలములందు ఇవ్వబడినది-)

జాతీయాదాయం తక్కువగాఉన్నప్పటికీ ఇండియాలోప్రజలు సగటున తలఒక్కంటికి రాబడి 1.1 వంతులు రైలు ప్రయాణాలమీదఖర్చు చేస్తున్నారంటే అది వారి ప్రయాణోత్సుకతకు ప్రథమనిదర్శనం. ఈవిషయంలోఒక్క జపానేఇండియాకన్న మిన్న.

పనిపాటవం

ఇకభారతీయ రైల్వేలలో పనిచేసే సిబ్బంది సామర్థ్యంకూడా ఇతర దేశపు రైల్వేలసిబ్బంది పనిపాటవంతో పోల్చదగినదిగానే ఉంది. ఇండియాలో నగటున కార్మికుని ఒక్కంటికి ఎంతమంది ప్రయాణీకులు రైళ్ళలో ప్రయాణం చేస్తున్నారో అనంఖ్యను ప్రయాణీకులు ఇంటు మైళ్ళసంఖ్యను చూస్తే అవి యితరదేశాల లెక్కలకు సరిపోల్చదగినవిగానే కనిపిస్తాయి.

కాని సరుకు రవాణా విషయంలో మాత్రం ఇండియా అభివృద్ధి అంత సంతృప్తికరంగాలేదు. రవాణాచేసిన టన్నులసంఖ్య దృష్ట్యాచూసినాటన్నులు మైళ్ళసంఖ్యనుబట్టి చూచినా ఇండియా పరిస్థితి అన్ని యితరదేశాల కంటే తీసికట్టుగా ఉంది.

అయితే ఇక్కడ ఒకవిషయంగమనించాలి. యంత్రపరికరాల సహాయంలేనిదే కార్మికుల పనిపాటవం ఉన్నత ప్రమాణాలను అందుకోజాలదు. సగటున కార్మికుడు ఒక్కంటికి యంత్రసామగ్రికంద ఆయాదేశాల రైల్వేలలో ఎంతెంతపెట్టుబడి పెట్టిందిపోల్చిచూస్తే మనతులోపానికికారణం ఏమిటో కొంత వరకుబోధపడుతుంది.

ఇండియాలో ఒక్కొక్కకార్మికుని పెట్టుబడి రు. 9,008, బ్రిటన్‌లో 35,007 అమెరికాలో 145.575, కెనడా. నేషనల్‌రైల్వేలో 111,702, పసిఫిక్‌రైల్వేలో 95,429, దక్షిణ ఆఫ్రికా (1953-54)లో 24,110 చొప్పున ఉన్నాయి.

దేశాలు	మనిషిఒక్కంటికి జాతీయాదాయం	రైలుప్రయాణాల మీద సగటున మనిషిఒక్కంటికి ఖర్చు	వ్యయ శాతం.
ఆస్ట్రేలియా	4378	49	101
కెనడా	6238	27	0.4
ఫ్రాన్సు	3323	40	1.2
ఇండియా	284	3	1.1
ఇటలీ	1421	15	1.1
జపాను	910	18	2.0
దక్షిణఆఫ్రికా (1952-53.)	1293	16	1.2
బ్రిటన్	3880	30	0.8
అమెరికా	9100	25	0.3

భారతీయ రైల్వేలలో తలఒక్కంటికి సగటు పెట్టుబడి ఇతరదేశాలలో కంటే చాలాతక్కువ. రైల్వేరవాణా నిర్వహణ చాలవరకు పెట్టుబడిమీదనే ఆధారపడిఉంటుంది. కనుక ప్రస్తుత దశలో పెట్టుబడి పెరిగినట్లయితే రైల్వే లఅభివృద్ధికి ఎంతోదోహదంచేసినవారం అవుతామనిచెప్పవచ్చును.

రైలు ప్రయాణాల దినదినాభివృద్ధి

శ్రీ ఎన్. ఆర్. కళ్యాణరామన్

(రైలు ప్రయాణాల శాఖ డైరెక్టర్, రైల్వేబోర్డు)

సం॥	భారతదేశం	బ్రిటను	అమెరికా
1938	100	100	100
1948	269	83	142
1949	2870	82	123
1950	297	81	107
1951	281	83	107
1952	277	82	—
1953	279	82	—
1954	287	82	—

నూతేళ్ళవాడు రైళ్ళంటే భయపడ్డ

భారతప్రజలు యీనాడు చీటికి మాటికి ఎంతదిన్న ప్రయాణమైనా రైలుమీదే చేయడానికి ఎగబడుతుంటారు. ఇదివరకు పరిస్థితి అలాగా లేదు. ఇప్పటికీ కొన్ని ప్రదేశాలలో ప్రజలు రైళ్ళంటే భయపడ్డ సందర్భాలు కనిపిస్తాయి. ఇదివరకు ఇలా ఎందుకు జరిగేదో ఆలోచిస్తే, ఆ రోజుల్లో రైలుప్రయాణం అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేదనీ, ఆ రోజుల్లో ప్రయాణం చేసేవారు ఎక్కువగా ధనికులు మాత్రమే కావడం వల్ల అట్టి భావం ఏర్పడిఉండవచ్చునని తోచుతుంది. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. ఇప్పుడు ప్రజలు రైళ్ళలో ప్రయాణం చేయడానికి ఎగబడుతున్నారు. ఇదివరకు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి ప్రయాణం చేసేవారు ఇప్పుడు 3, 4 సార్లు ప్రయాణం చేస్తున్నారు.

భారతదేశంలో నానాటికి రైలు ప్రయాణాలసంఖ్య హెచ్చుతూనే, పాశ్చాత్య దేశాలలో రైలుప్రయాణాల సంఖ్య రోజురోజుకూ క్షీణిస్తోంది. భారతదేశం, ఇంగ్లండు, అమెరికాలలో రైలుప్రయాణీకుల సంఖ్యనివరాలు (1938 లో ఆయాదేశాల్లో రైలుప్రయాణీకులసంఖ్య 100 అనుకుంటే) పైన పొందుపరచబడ్డాయి.

రైలుప్రయాణాలసంఖ్య హెచ్చడానికి కారణాలు

భారతదేశంలో రైలుప్రయాణాల సంఖ్య హెచ్చడానికి క్రిందపేర్కొనబడినవి కారణాలు అయివుండవచ్చును.

1. జనాభా పెరుగుదల
2. ఇతర వాహనాలలో ప్రయాణం చేసేవారు (ముఖ్యంగా బస్సులలో) రైళ్ళకే ఎగబడడం.
3. ప్రజలస్థితిగతులు బాగుపడడం.
4. నాణ్యత ధరలలో పోల్చిచూస్తే రైలుఛార్జీల ధరలు చాలా తక్కువకావడం.
5. ప్రజలప్రయాణపుఅలవాట్లలో వచ్చినమార్పు.

1938, 1955 సంవత్సరాలమధ్య భారతదేశపు జనాభా సుమారు 25 వంతులు హెచ్చుగా ఆదేశాలంలో రైలుప్రయాణీకులసంఖ్య నూటికి 187 వంతులు (పాకిస్తానుకుచెందిన ప్రాంతాలదివరకు యిందులో కలిపేస్తే) పెరిగింది. అందువల్ల రైలుప్రయాణాల సంఖ్య హెచ్చడానికి జనాభాపెరుగుదల ప్రధానకారణం కాదు.

రోడ్లపై ప్రయాణీకులు

1940-41 వ సంవత్సరకాలంలో భారతదేశంలో పనిజరుగుచేయబడిన

(మూడవ పేజీ చూడుడు)



దేశమంతటా పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికే ఈ తరుణంలో కంకణంకట్టుకుంటున్నాం. ముడి సరుకుల్ని ఉత్పత్తి కేంద్రాలకు తయారైన వస్తువుల్ని కొనుగోలు కేంద్రాలకు నిరంతరం రవాణా అయ్యేందుకు అధిక సౌకర్యాలు కల్పించేందుకు రైల్వేలు పథకాలు వేస్తున్నాయి. ఇప్పుడే ప్రారంభమౌతున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రకారం దేశ రవాణా సౌకర్యాలను కల్పించేందుకు కొన్నేళ్ళ కొత్త పనులు ఆలోచింపబడ్డాయి. అనేకపనులు చేపట్టబడుతున్నాయి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి సెంట్రల్ వెస్టర్న్ రైల్వేలు ప్రయాణీకుల రవాణాకు 15% సరకుల రవాణాకు 40% అదనపు అవకాశం కల్పించగలవు.

రైల్వే కార్ఖానాల విస్తరణ కార్యక్రమాలు

46 కోట్ల రూపాయల అంచనా ఖర్చుతో ద్వితీయ ప్రణాళికలో పథకాల నిర్వహణ

శ్రీ ఎస్. ఎల్. సక్సేనా

(రైల్వే బోర్డులో మెకానికల్ ఇంజనీరింగు శాఖ డైరెక్టరు)

1955 మార్చి పరిస్థితితో పోల్చి చూస్తే, భారత రైల్వేలకు 1961 మార్చి నాటికి 1,550 రైలింజన్లూ, 5,800 కు పైగా ప్రయాణీకుల రైలు పెట్టెలూ, సుమారు 99 వేల సామాను పెట్టెలూ అదనంగా చేరగలవని అంచనా వేశారు. ఇలా, రైలింజన్లూ రైలు పెట్టెలూ రోజు రోజుకూ హెచ్చడంతో, వాటిని మరమ్మతు చేసే రైల్వే కార్ఖానాలపై అధిక భారం పడుతోంది. అందువల్ల, ప్రస్తుతం దేశంలో వున్న కార్ఖానాలను అభివృద్ధి చేయడానికీ, కొత్త కార్ఖానాలను నెలకొల్పడానికీ 46 కోట్ల రూపాయల అంచనా ఖర్చుతో రైల్వే బోర్డు కొన్ని విస్తరణ పథకాలను నిర్వహించనున్నది.

రైలింజన్లూ, ప్రయాణీకుల రైలు పెట్టెలూ, సరుకు పెట్టెలూ-వీటిని రోజు వారీగా సంరక్షిస్తూ, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడానికి రైల్వే కార్ఖానాలు నెలకొల్పబడ్డాయి. అవి కొన్ని మైళ్ళ ప్రయాణం దాటేసిన తరువాతగానీ లేదా ఒక నిర్ణీత వ్యవధి అనంతరంగానీ, వాటిని కార్ఖానాలలో పూర్తిగా మరమ్మతులు చేయడం జరుగుతోంది. ఆయా రైలింజన్లూ, లేదా రైలు పెట్టెలనుబట్టి ఆ వ్యవధి నిర్ణయించబడుతూ వుంటుంది.

కార్ఖానాకు చేరుకున్న రైలు ఇంజన్లనూ ప్రతి పరికరాన్నీ జాగ్రత్తగా పరీక్షించిన మీదట వాటిని మరమ్మతు చేయడమో లేదా కొత్త పరికరాలను అమర్చడమో జరుగుతుంది. రైల్వేలలో ఉపయోగించే క్రేనులూ, పంపులూ, యితర యంత్రాలకు యాంత్రిక కార్ఖానాలలో మరమ్మతులు చేస్తారు. మరమ్మతులు చేసే సందర్భంలో అవసరం కాగల విడి భాగాలను తయారు చేయడానికై యీ కార్ఖానాలలోనే ఉత్పత్తి విభాగాలు కూడా ఏర్పాటు చేయబడి వున్నాయి.

అన్ని మరమ్మతులు పూర్తి అయిన అనంతరం ఆయా రైలు పెట్టెలూ, రైలింజన్లూ, సరిగా పనిచేస్తున్నాయో లేదో పరీక్షించే నిమిత్తం వాటిని నడిపించి చూస్తారు. అన్ని పరికరాలూ సరిగా పనిచేస్తున్నాయని తేలిన తరువాత వాటిని ఉపయోగిస్తారు.

అన్ని రైల్వే మండలాలలోనూ రైల్వే కార్ఖానాలు నెలకొల్పబడ్డాయి. దక్షిణ మండల రైల్వేలో పెరంబూరు వద్ద రెండు రైల్వే కార్ఖానాలూ గోడెన్ రాక్ వద్ద ఒకటీ తుల్లుమనాయులలో రెండూ స్థాపించబడ్డాయి. అలాగే ఉత్తర మండల రైల్వేలో బిహార్, తూర్పు మండల రైల్వేలో జాలుగూ, ఆగ్నేయ మండల రైల్వేలో ఖర్గపూర్ వద్ద ఒకటీ, సెంట్రల్ రైల్వేలో నాలుగూ, పశ్చిమ మండల రైల్వేలో మూడూ ఈశాన్య మండల రైల్వేలో మూడూ చొప్పున రైల్వే కార్ఖానాలు వున్నాయి.

ఈ కార్ఖానాలలో చాలా భాగం అనేక సంవత్సరాల క్రితమే అప్పటి రైల్వేల అవసరాలకు తగినట్లుగా నెలకొల్పబడ్డాయి. అయితే, అప్పటినుంచీ రైలు ప్రయాణం అభివృద్ధి చెందుతూ వుండడంతో రైలింజన్లూ రైలు పెట్టెలూ సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. కింద పేర్కొనబడిన విధంగా ద్వితీయ ప్రణాళికలో వీటి సంఖ్యను యింకా వృద్ధి చేయడానికి తలపెట్టబడింది.

	31-3-51 నాటి పరిస్థితి	31-3-55 నాటి పరిస్థితి	31-3-61 నాటికి ఆశించబడుతున్న అభివృద్ధి
బ్రాడ్‌గేజి రైలింజన్లు	5,416	5,469	6,380
మీటర్‌గేజి రైలింజన్లు	2,194	2,800	3,428
బ్రాడ్‌గేజి రైలు పెట్టెలు	10 818	12,031	14.484
మీటర్‌గేజి రైలుపెట్టెలు	7,380	9,400	12,834
బ్రాడ్‌గేజి వేగన్లు	1,60,554	1,69,646	2,43,394
మీటర్‌గేజి వేగన్లు	53,779	71,559	93,677

1956-61వ సంవత్సరానంతరం కూడా వీటి సంఖ్య యింకా పెరుగుతున్నది. రైల్వే కార్ఖానాలు వీటికి సంబంధించిన మరమ్మతు కార్యక్రమాలను యివ్వడే ఎంతో భారంతో నిర్వహిస్తున్నాయి. అందువల్ల యీ కార్ఖానాలను వీలైనంత వరకూ అభివృద్ధి చేయడం ఎంతో అవసరం. వీటిని అభివృద్ధి చేయడమేగాక భవిష్యత్తులో రైల్వేల అవసరాలను తీర్చడానికిగాను యింకా కొన్ని కొత్త కార్ఖానాలనుకూడా నెలకొల్పవలసి ఉంది.

విస్తరణ పథకాలు

ఇందులో జరుపబడిన సర్వే ఫలితంగా ఈశాన్య మండల రైల్వేలో పెరంబూర్, హుబ్లీ కార్ఖానాలనూ పశ్చిమ మండల రైల్వేలో అజ్మీరు, మహాలక్ష్మి కార్ఖానాలనూ సెంట్రల్ రైల్వేలో ఝాన్సీ కార్ఖానానూ, తూర్పు మండల రైల్వేలో కాంచర్ పారా కార్ఖానానూ అభివృద్ధి చేయతలపెట్టబడింది.

పంజాబు ప్రభుత్వం వద్దనుంచి అమృత్‌సర్ కార్ఖానాను స్వాధీనపరచుకొని దానిని రైలింజన్ల మరమ్మతు కార్ఖానాగా అభివృద్ధి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పశ్చిమ, ఆగ్నేయ, ఈశాన్య రైల్వే మండలాలకూ, బహుశా దక్షిణ రైల్వే మండలానికీకూడా కొత్త వేగన్ల కార్ఖానాలు అవసరమవుతాయి.

వీటికితోడు కొత్తరకం రైలింజన్లకు అవసరమయ్యే విడిపరికరాలను ఉత్పత్తి చేయడానికి మరో రెండు కొత్త ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పతలపెట్టబడింది. ఆధునిక యంత్రాలలోనూ సామగ్రిలోనూ అమర్చబడే యీ కేంద్రాలు కొత్త కొత్త విడి పనిముట్లను తయారు చేయడమేగాక ప్రస్తుతపు కార్ఖానాల భారాన్ని కూడా చాలావరకూ తగ్గిస్తాయి. విశేషంగా మరమ్మతు సౌకర్యాలను కల్పిస్తూ ఇప్పటున్న కార్ఖానాలను అభివృద్ధి చేస్తారు.

ఇప్పుడు పనిచేస్తున్న కార్ఖానాలను వృద్ధిపరచడానికీ కొత్త కార్ఖానాలను నెలకొల్పడానికీ ఎంతో జాగ్రత్తగా ప్రణాళికలను రూపొందించవలసి ఉంది. ఈ రంగంలో అప్పుడే చాలా కృషిసాగింది. అనేక పథకాలను భాయపరిచి మంజూరు చేశారు. రైల్వే కార్ఖానాల విస్తరణ కార్యక్రమాలను నిర్వహించడానికి ద్వితీయ ప్రణాళికా కాలంలో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పథకాలు అమలు జరుగనున్నాయి.

రైలు ప్రయాణాలు

(రెండవ పేజి తరువాయి)

బస్సులసంఖ్య దాదాపు 21, 500 కాగా, 1953-54 వ సంవత్సరాలలో వాటిసంఖ్య 32, 300 కు (పాకిస్థాను ప్రాంతాలవివరాలు మినహాయించగా) పెరిగింది.

బస్సులసంఖ్య హెచ్చడం, బస్సులలో సీట్లసంఖ్యకూడా హెచ్చడం వల్ల బస్సులలో ప్రయాణంచేసే వారి సంఖ్యకూడా హెచ్చిందనే చెప్పాలి. అందువల్ల రోడ్డుపై ప్రయాణాలను తగ్గించి, రైళ్ళప్రయాణాల సంఖ్య హెచ్చిందనడం సత్యమూ మే అవుతుంది.

ప్రజల తలసరి ఆదాయానికి, జీవన వ్యయానికి మధ్యగల నిష్పత్తిని పరిశీలిస్తే పూర్వంకన్న యిప్పుడు ప్రజల స్థితిగతులు చక్కబడ్డాయని తెలుస్తుంది. అలాగే, టోకుధరలసూచిక, ప్రయాణీకులు సంతోషించి, రైల్వే ఛార్జీలకుయ్యగల నిష్పత్తిని పరిశీలిస్తే రైలుప్రయాణానికి చేస్తున్న ఛార్జీ చాలాతక్కువఅని తేలుతుంది. ప్రజల ప్రయాణాన్ని అలవాట్లు మారడం కూడా రైలుప్రయాణాల అభివృద్ధికి కొంతవరకూ కారణమని చెప్పాలి. పారిశ్రామిక కార్మికులసంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వారిలో చాలమంది రైళ్ళలోనే ప్రయాణం చేస్తున్నారు.

దేశంలో ఆర్థికాభివృద్ధి, కృషి పెరుగుతుండడం, రైలుప్రయాణపుఛార్జీలు సాపేక్షకంగా తక్కువఅవడం, పరిశ్రమలు జరాటికి విస్తరించడం కార్మికులకు విశేషంగా ఉపాధిసౌకర్యాలు కల్పిస్తూ వుండడం-ఇవే రైలుప్రయాణాల అభివృద్ధికి ప్రధాన కారణాలని వ్యక్తంకాగలదు.

బుద్ధ జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

బుద్ధ జయంతి సందర్భంగా 12వ తేదీన సమావేశమయి దేశములో బుద్ధజయంతిఉత్సవములను జరుపుటను గురించి చర్చించారు. ఈ సమావేశమునకు ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశమునకు ప్రధాన మంత్రి నెహ్రూ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్, జమ్మూకాశ్మీర్ ఉపమంత్రి కరణ్ బాకులా బాజిరయ్యాలు

భారతదేశం అంతటా బుద్ధ జయంతి ఉత్సవములు మొదలు అయినవి అని తెలియుటకు చిహ్నముగా మే 22వ తారీఖున న్యూఢిల్లీలో బుద్ధుని స్మారక చిహ్నమునకు శంకుస్థాపనోత్సవం చేస్తారు- భారత ప్రభుత్వమువారు మే 24వ తేదీ సెలవు కింద నిర్ణయించిరి- ఆరోజున రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రామలీల మైదానములో బహిరంగసభ జరుగును- ఈ సభలో ప్రధాన మంత్రి ఆసియా దక్షిణ తూర్పు శాంతముల బుద్ధకు తాత్కాలికులు ఉపన్యసిస్తారని తెలియుచున్నది-

బుద్ధుని పుణ్యక్షేత్రములలోను, రాష్ట్ర రాజధాని నగరములలోను విభిన్నమైన సభలు జరుగును మే 24వ తేదీన బుద్ధజయంతి జ్ఞాపకార్థము పోస్టు స్టాంపులమీద, కార్డులు, కవరులమీద 2500 వ బుద్ధ జయంతి అని ముద్రింపబడుతుంది-

సాహిత్యము, తత్వశాస్త్రము చిత్రలేఖనము శాంతిపట్ల బౌద్ధమత కృషిని గురించి ఒక గోష్ఠి జరుపుటకు బౌద్ధ చిత్రలేఖనములను ప్రదర్శించుటకు ఆలోచింపబడింది.

25వందల సం॥ముల నుంచి జరిగిన బుద్ధచరిత్రను గురించి బిమల్ రాయ్ తీయుచున్న చిత్రము ఆనాటికిపూర్తి చేసి, ప్రదర్శించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఆ రోజుననే బుద్ధునిగురించి భారత ప్రభుత్వము కూడ ఒక పత్రికటనను చేయుటకు ప్రయత్నించుచున్నది.

సంవత్సర మంతయు వ్యాపించుటకొరకు మహాబోధి సంఘమువారు కూడ ఒక కార్యక్రమమును తయారు చేయుచున్నారు. బుద్ధభగవానుడు జన్మించిన ప్రదేశములో (భారత దేశములో) జరుగు బుద్ధ ఉత్సవములలో పాల్గొనుటకు చాలమంది విదేశ పండితులు బలికాలములో భారత దేశము వస్తారని తలచుచున్నారు.

బుద్ధగయలో ప్రపంచ బౌద్ధుల సమావేశముకూడ జరుగును.

ఈ బుద్ధోత్సవములలో పాల్గొనుటకు విదేశీయులకు వసతికల్పించుటకొరకు వసతి గృహ నిర్మాణమునకును, బుద్ధ పుణ్యక్షేత్రములలో ప్రత్యేక యేర్పాట్లు జరుపుటకును ప్రభుత్వము నిర్ణయించినది. (యు.పి.ఐ)

నేను చూసిన భారతదేశం

ఇల్యాఎహ్రెన్‌బర్గ్

నేను ఢిల్లీలో ఉన్నప్పుడు భారత మిత్రులు నా అరవై అయిదవ జన్మదినోత్సవాన్ని జరిపారు. ఎవరికేగాని, ఒక విధంగా విచారకరంగా ఉండేటటువంటి యిలాంటి సంఘటనను భారతీయులువారి కొక్కరికే సాధ్యమైనటువంటి వారిఆప్యాయతతో ఆనంద పూరితం చేశారు. మానవులు సులభంగా సంభ్రమాశ్చర్యాలకులోనుగానటువంటి వయస్సులో నేను వచ్చానని సూచించడానికి మాత్రమే ఈ విషయాన్ని ప్రస్తావించాను. కాని నేనుమాదిరి అన్నిదేశాలలోను భారతదేశం, మానవస్పృహ యొక్కగనిగా చూడబడుతున్నది. నేను పెంటత్యెచ్చుకొన్న మనస్సన్నివేశములు యెన్నటికీ చెరిపోవు. అద్భుతమైన మ్యూజియములు ఉన్న భారతదేశం కేవలం మ్యూజియంమాత్రంకాదు. పురాతన నుండి స్వేచ్ఛను సాధించుకొని తిన్నగ్యాంత్ర జీవితాన్ని నిర్మించుకోడానికి కృషి సల్పుతున్న సజీవమైన ప్రాచీనసంస్కృతి సంపదగల విశాలదేశాన్ని నేనుచూచాను

శాంతిప్రియదేశం

నేను అంతర్జాతీయరంగంలో భారతదేశపాత్ర యెలాంటిదంటే అది పాల్గొనకుండా, అంగీకరించకుండా యే ప్రపంచ సమస్యకూడా పరిష్కారంకాజాలదు. ఈదేశంలో శాంతిప్రియులను లెక్కించడం మొదలుపెడితే కొల్లలుగావుంటారు. దేశంలో యెంతమంది పౌరులున్నారో అంతమంది శాంతిప్రియులున్నారు. ప్రపంచఉద్రిక్తత ఉపశమనానికీ, నిరాయుధీకరణకు జరిగే పోరాటంలో భారతదేశప్రాముఖ్యముయెలాంటిదంటే ముందుముందు అనేకసంవత్సరాలవరకు మనం ఆశాభావంతో ఉండవచ్చును,

ఎంతోకాలం క్రితం పాశ్చాత్య యూరోపియన్లు భారతదేశానికి వెళ్ళడానికి జలమార్గం కనిపెట్టాలని ప్రయత్నిస్తూ అమెరికాదేశాన్ని కనుగొన్నారు. ఇప్పుడు అమెరికాను ప్రతిరోజు, ఒక్కొక్కసారి రోజుకు రెండుసార్లు అతిశ్రద్ధతో కనుగొంటున్న ఈ పాశ్చాత్య యూరోపియన్ దేశాలు ఈనాడు కనీసం తలుపుతలంపుగానైనా భారతదేశాన్ని కనుగొన్నట్లయితే, నలభైకోట్లజనా భాగల భారతదేశయొక్క విలువను, పాత్రను తెలుసుకోవలసని మనం ఆశించవచ్చును.

ఎంతో ఆనందదాయకం

ప్రముఖ రాజకీయ నాయకులనుండి కుంటుకొని నిరాడంబరులైన సామాన్యప్రజలవరకు సోవియట్ ప్రజలపట్ల స్నేహాన్ని చూపుతూ, మాసానుభూతికి ప్రతిగా సానుభూతిని యెంతో ఆప్యాయతతో ప్రకటించే భారతదేశాన్ని సందర్శించటం, సోవియట్ పౌరుడైన నాకు ఎంతో ఆనందాన్నికలిగించింది:

గాంధీజీ వర్ధంతిరోజు జరగవలసిన 30వ తేదీన ఇంకా విదేశయాత్రికులు వచ్చని కోరినట్లుగానే నన్నుకూడా భారతరేడియోలో నాలుగు మాటలు చెప్పమని కోరారు భారతప్రజలపట్ల, విదేశదాస్యంనుండి విముక్తి పొందడానికి భారతదేశం జరిపిన పోరాటంలో గొప్పపాత్రను వహించిన గాంధీపట్ల సోవియట్ ప్రజలకుగల గౌరవాన్నుగురించి నేనుచెప్పాను.

భారతదేశాన్ని గురించి, దాని సంస్కృతిని గురించి మాకు ఇప్పటికే కూడా చాలాతక్కువ తెలుసు. ఆ సంస్కృతితో పరిచయం కల్పించుకోడానికి యీమధ్య నేను అమితంగా కృషిసల్పుతున్నాను మాత్రం నిజం. మాస్కోలోకొందరు యువకులు హిందీ, తదితర భారతీయ భాషలను నేర్చుకొంటున్నారు. భారతీయ గ్రంథాలు అధికంగా అనువదింపబడుతున్నాయి. భారతీయ చిత్రకళాప్రదర్శనము కళాప్రియులందరిలోనూ యెన్నటికీ మరువలేనటువంటి స్మృతులనుకలిగించింది. అదేవిధంగా భారతీయ చేతి కళాప్రదర్శనం కూడా గొప్పవిజయాన్ని పొందింది. మాపట్టణాలన్నిటిలోను భారతీయ చలనచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. ఇవి మొట్టమొదటివర్యలుమాత్రమే. సోవియట్ యూనియన్‌తోను, దాని సంస్కృతితోను పరిచయం కల్పించుకోడానికి భారతదేశంలో యెంతకృషి జరుగుతున్నదో నేనుమూచాను భారతదేశం అద్భుతాలదేశం అయినప్పటికీ, సోవియట్ ప్రజలకు అది అర్థంకాని అద్భుతాలదేశం కాకుండా ఉండేందుకు మేము చేయగలిగిందంతా చేస్తామని మా భారతీయ స్నేహితులకు నేను నమ్మకంగా తెలుపుతున్నాను.

పంచశీల ప్రాముఖ్యం

గతంలో భారతదేశం చేసిన సేవలు అందరికీ తెలిసినవే అదేశం యొక్క అద్భుతరచనలను చదువుకోడానికి ప్రపంచంలోని అన్నిదేశాల ప్రజలు సంస్కృతాన్ని ఊరకనే చదువుకోడం లేదు; కాని ప్రాచీన కొన్నత్యాన్ని ప్రేమించేవారు పంచశీల యొక్క మహత్తర ప్రాముఖ్యమును మరువకూడదు- అపంచ సూత్రాలు మానవాళికంతటికీ ఆశాజ్యోతి. నా పయనాలలో ఉన్నవారు సాధారణంగా నిరాశావాదులవుతారు. కాని నేను ఆశావాదిని, ఇతరదేశాలు సూత్రాలను అనుసరించడానికి సిద్ధపడతాయనావమ్మకం. ఎక్కువ వర్గంలోని రాజకీయవేత్తలు భారతదేశంపర్యటించడానికి వెళ్ళినప్పుడు అక్కడి వాతావరణము విరోధాలు పెరిగిపోవుటకు విధానానికి బదులుగా శాంతియుత సహజీవనం, సహకారాలకుగల లాభాలను యివన్నుకు జాగాపట్టింది. పాశ్చాత్య దేశాలు పంచశీలను అనుసరించడానికి తోడ్పడగలవని నేను ఆశిస్తున్నాను.

పరస్పరావగాహన

అన్నిదేశాలలోని ప్రజలుహాయిగా నిద్రపోయేందుకు వీలుగా మాదేశం యెంతోచేసింది. భారతప్రజలతో మా ప్రజల సన్నిహితసంబంధాలు శాంతికి యెంతగానో తోడ్పడ లవో అందరికీ చెప్పడం అవసరం. సోవియట్ నాయకుల పర్యటనకలిగించిన మరుపురాని స్మృతులనుగురించి నేను వెళ్ళిన ప్రతిపట్టణంలోను విన్నాను మాసహకారం మిత్రతనూ కోరాము. సోవియట్ ఇంజనీర్లను, భూతత్వ శాస్త్రజ్ఞులను, డాక్టర్లను నేను భారతదేశంలో కలుసుకున్నాను. భారతప్రభుత్వమువారికి అప్పజెప్పిన పనులను యెంతో శ్రద్ధాభావం, ఉత్సాహంతో నెరవేర్చుతున్నారో చూచాను. ఆర్థికంగాను, రాజకీయంగాను స్వతంత్రంగా ఉండగలదేశంగా భారతదేశాన్ని నిర్మించుటలో వారికృషి అమితంగా సహాయపడగలదని నేనునమ్ముతున్నాను.

శ్రీమతి రాజేశ్వరీనెహ్రూ, డాక్టర్ బాలిగాల నాయకత్వంలో నడిచే భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ఆహ్వానంమీద నేను భారతదేశం వెళ్ళాను. తమదేశాన్నిగురించి వాస్తవాలు తెలుసుకోడానికి వారు నాకు అన్నివసతులు కల్పించారు. ఢిల్లీ, ఆగ్రా, కలకత్తా, మద్రాస్, పాండిచేరీ, బొంబాయి, పోరంగా బాడనగరాలు చూచాను. అజంతా ఎల్లోరా దేవాలయాలు సందర్శించాను, సంస్కృతిని పార్క్, పశ్చిమాల సంస్కృతులుగా విభజించడం యెంతో తెలివితక్కువ విషయమన్న మాటలో నాకు మరొకసారి గట్టినమ్మకం కలిగింది. ఒకదానితోనొకటి అవినాభావ సంబంధాలు కలిగిఉన్న భారతదేశం గ్రీస్, పైనాల పాశ్చాత్యసంస్కృతులలోను నాగరికతకు ఆటపట్టులు. వీటి నుండే అన్నిదేశాల సంస్కృతులు ఉత్పన్నమయ్యాయి.

భారతదేశ ప్రాచీన సాహిత్యాన్నిగురించి నాకు కొద్దిపరిజ్ఞానం ఉన్నది. కాని దానికళలతో కూడా కొద్దిపరిచయం ఉన్నది. కాని అజంతా, ఎల్లోరాలు నన్ను విస్మయపరిచాయి- ఇటలీ సాంస్కృతిక పునరుజ్జీవనానికి వెయ్యిసంవత్సరాలకుపూర్వం భారతీయ చిత్రకారులు, శిల్పులు, వాస్తుశాస్త్రజ్ఞులు మానవకళల సౌందర్యాన్ని మానవత్వోన్నతులనుచిత్రించుటలో పరిపూర్ణతను సాధించారు.

నేడు, భారతదేశంనుండి తిరిగి వచ్చినతర్వాత నేను భారతప్రజల యొక్కగొప్పతనాన్నిగురించి, అన్నిదేశాలు, జాతులప్రజలు ఒకరినొకరు యింకా బాగా తెలుసుకొనవలసిన ప్రాముఖ్యమునుగురించి తలపోస్తున్నాను. భూతలంమీద శాంతినిస్థాపించడానికీ, ఒకరినొకరు తెలుసుకోవడానికీ అదొక్కటే ఉత్తమమైనమార్గం

దండుగ ఫోన్లు

వరంగల్, ఏప్రిల్ 15

వరంగల్ ఖాజీపేట రైల్వేస్టేషన్‌లలో దాదాపు కొన్ని సంవత్సరములనుండి ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ ఫోన్‌లు ఏర్పాటు చేయబడినవి. కాని వాటివల్ల ప్రజలకు ఏ మాత్రం లాభంలేదు. ఎవరైనా అర్జెంటుగా రైలుబైటకు ఫోన్‌లో కనుక్కొనదలిచిన వారికి రెండు రోజులైనాజవాబు రాదు. కావున వెంటనే రైల్వే అధికార్లు తంతి తపాలాధికార్లు ఈ విషయంలో తగుచర్యలు తీసుకొని ప్రజకు మేలుచేయవలయును. (మా-వి)

ధరలు తగ్గుదలకు చర్యలు

6 వేలటన్నుల బియ్యంవిడుదల

హైదరాబాదు, ఏప్రిల్ 14

ఇప్పటికే మార్కెట్‌లోకి 6 వేల టన్నుల బియ్యం రేబడ్డాయి. మరో 10 వేల టన్నుల బియ్యం త్వరలో విడుదల కాగలవు. దీనివల్ల ధరలు తగ్గుముఖానికివస్తాయని నిన్న అసెంబ్లీ పశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి తెలియబరిచారు.

కాబీపంటలు మార్కెటుకు వచ్చేసరికి ధరలు తగ్గుతాయని ఆయన అన్నారు. ధరలు పెరుగుతున్నమాట వాస్తవమేగాని దానికి కారణాలు కాను మానలేనంటూ ఇంతలో కంట్రోళ్ళుపెట్టి లాభంలేదనీ అవసరమైతే ఆ విషయంకూడా ఆలోచించవలసివస్తుందనీ డా॥ చెన్నారెడ్డి తెలియబరిచారు.

రాష్ట్ర ప్రభుత్వం వద్ద తొన్నల నిల్వలేదని కూడా ఆయన ప్రస్తావించారు. (బి-ఎన్-ఎస్)

నోటీసు

శక్కర్‌నగర్‌లో మా ఫ్యాక్టరీవద్ద ఉన్న వివిధ వస్తువులను ఈ క్రింది షరతుల మీద రవాణాచేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ఒక సంవత్సరమునకు కాంట్రాక్టు ఇవ్వబడును. అన్యోన్య సమ్మతము మీద ఈ గడువును పొడిగించుటకు అవకాశము గలదు.

2. ట్రక్కునకు 3 1/2 టన్నుల కనీసపు బరువు చొప్పున ఒక మైలు ఒక టన్ను చునాదిమీద మీరు ఇచ్చే కొటేషను ఆధారపడి యుండవలెను.
3. మా ఫ్యాక్టరీ వద్ద ఉన్న ట్రక్కులన్నియు అన్యోన్య సమ్మతమువల్ల నిశ్చయింపబడే ధరలకు కంట్రాక్టరు కొనవలెను. మరియు ఇప్పుడు ఉన్న డ్రైవర్లు, క్లీనర్లను వీలయినంతవరకు తన పనిలోనికి తీసుకొనవలెను.
4. వెయిటింగ్ చార్జీలు ఇవ్వబడవు.

టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారికి 20-4-56 తేదీన గాని లేక అంతకు ముందుగాని అందచేయవలెను.

పూర్తి టెండరు గాని లేక అందులో కొంత భాగము గాని అంగీకరించుట లేక నిరాకరించే అధికారము మాకు కలదు. మరియు వ్యవహారము ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా నిర్వహించవలెను.

ఆబిడ్ రోడ్. మేనేజింగ్ ఏజంటు
హైద్రాబాద్. నిజాంసుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.

టెండరు నోటీసు

నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్: శక్కర్‌నగర్ జనరల్ మేనేజర్‌కు 1,000 టన్నుల ఎండువంట చెరుకు (మోహ, జేకు లేక, గైరి మాత్రము) 1956 ఏప్రిల్ 25 వ తేది మధ్యాహ్నము 12 గం॥ లోపు ఈక్రింది షరతుల ప్రకారము, దిగువ సంతకము చేసిన వారికి సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. ఎండు కట్టె అనగా ప్రదేశమునకు సప్లయిచేయు తేదీకి మూడుమాసములు; అంతకుముందుగా కోసిన కట్టెఅయి యుండవలెను. కంట్రాక్టరు పచ్చికట్టె సప్లయిచేయుట సంభవించిన అట్టి సప్లయి కట్టెనుండి 25% తూకము తగ్గించబడును.
2. సప్లయిచేయు కట్టెయొక్క సైజు 4' నుండి 6'ఆ పొడవు 4"-5" అంగుళముల, వ్యాసము గలిగియుండవలెను. కంట్రాక్టరు ఎక్కువ సైజుగల కట్టె 25% కంటె ఎక్కువ సప్లయి చేయకూడదు. ఏకారణమువల్లనైన ఎక్కువ శాతము సప్లయిచేసిన, ఎక్కువసైజు సప్లయి కోత కట్టె మొత్తముయొక్క సరియైన కోతభార్జిని కంట్రాక్టరుకు జమకట్టబడును. మందముతక్కువసైజుకట్టె అంగీకరించబడదు
3. పూర్తి సప్లయి 1956 జూన్ ఆఖరుకు పూర్తిచేయవలెను
4. ప్రతి టెండరు బి. జి. రు. 1,000/- డిపాజిటులో జతపరచవలెను.

మేనేజింగ్ ఏజంట్

ఆబిడ్ రోడ్. నిజాం సుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.
హైద్రాబాద్-(డ).

నేటిరాత్రి 3 వ వారం నేటిరాత్రి

వేలాది ప్రజలుచూచి ఆనందించుచున్నట్టిఅద్భుతచిత్రము,

రత్నదీప్ పిక్చర్స్ "జై శ్రీ"

తారాగణం:- నిమ్మి, ప్రదీప్‌కుమార్, జయంత్, లలితాపవార్, జీవన్ మొ॥

ప్రభాత్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాదు.
(Cima.) శాంతి థియేటర్.

వేసవికొరకు వివిధరకముల ఆకర్షణలు

నోటీసు

హైదరాబాద్ గోదాముల నుండి ఈ క్రింద చెప్పబడిన ప్రదేశములకు లారీలలో పంచదార రవాణా చేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఒక నెలలో రవాణాచేయవలసిన పరిమాణముకూడ ఆ ప్రదేశములకు ఎదుట నమోదు చేయబడినది.

1. నల్గొండ	సుమారు నెలకు	450	బస్తాలు.
2. సూర్యాపేట	,,	300	,,
3. దేవరకొండ	,,	250	,,
4. హుజూర్‌నగర్	,,	250	,,
5. నందికొండ డామ్ ప్రాజక్టు	,,	150	,,
6. మిర్యాలగూడ	,,	150	,,

రేట్లలో సరుకును ఎక్కించి దింపుట కూలి ఇమిడి యుండవలెను.

టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారికి 20-4-1956 తేదీనగాని లేక అంతకుముందు గాని అందవలెను.

పాలకవర్గము వారికి పూర్తి టెండరుగాని లేక అంకులో కొంతభాగము గాని అంగీకరించుటలేక నిరాకరించే అధికారము కలదు. మరియు వ్యవహారము ఉత్తర ప్రత్యుత్తరముల వల్ల నిర్వహించవలెను.

అబిడ్ రోడ్ మేనేజింగ్ ఏజెంట్సు,
హైద్రాబాదు. ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

నానెహాల్

(రిజిష్టర్డు)

శిశువులందరి కన్న మా బిడ్డడు ఆరోగ్యములో పేరు పొందినవాడై యుండును.

తెలివి గల తల్లులు తమ బిడ్డలకు యెల్లప్పుడు "నానెహాల్" యిచ్చెదరు. ఎందుకనగా నానెహాల్ బిడ్డలకు శ్రేష్ఠమైన టానిక్కు అని వారెరుంగుదురు. ఇది బిడల బలహీనత్వమును, "కాల్సియమ్" లోపమునుపూర్తి చేయును. అతీర్ణము, వచ్చి విరేచనములు, రక్త విరేచనములు, జ్వరము మొదలయిన జబ్బులను రానీయదు. ఒక వెళ బిడ్డపై జబ్బులలో యేదానికైనను గురి మైనచో తక్షణమే బాగుపరచును. తల్లులారా! బిడలకు దంతములు వచ్చు వేళయందు నానెహాల్, కన్న దివ్యౌషధము వేరొకటి లేదు సుమా "నానెహాల్" త్రాగే పిల్లలు యితర పిల్లలకన్న ఆరోగ్యవంతులుగా యుందురు. చిన్న పిల్లలు గల గృహములలో యీ మందు మిక్కిలి యవసరమై యున్నది. వెల సీసా 1 కి రూ. 1-0-0.

అహ్మద్ & కంపెనీ

హైద్రాబాద్ రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

హందర్ద్ దవాఖానా (ట్రస్టు) (ఫీల్డ్)

మోజంజాహి మార్కెట్ వద్ద, టూలిచౌకీ బజార్, హైద్రాబాద్-ద.

సమాజంలో చేనేత కార్మికులకు ఒక సుస్థిరమైన స్థానం

టి. టి. కె. హామీ: చేనేత బోర్డు కృషిని గూర్చి అసంతృప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

అఖిల భారత చేనేత కార్మికుల మహాసభ 10 వ సమావేశాన్ని నేడు ప్రారంభిస్తూ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి భవిష్యత్సమాజంలో చేనేత కార్మికులకు స్థిరమైన స్థానం లభించగలదని హామీఇచ్చారు. ప్రతి చేనేత కార్మిక కుటుంబమూ ఏడాదికి మూడువేలు సంపాదించాలని తాను భావిస్తూన్నానని ఇందుకు చేయగ్గాల మీదనే ఆధారపడాలని నేను కోరబోనని చేనేత కార్మికులు తమ పరిస్థితిని తాను పరుచుకోవాలంటే ఎవరు మగ్గాలను అమలులో పెట్టాలనీ శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు. ఎవరు మగ్గాలు వాడాలన్న బలవంతం లేదుగాని రోజుకు 1-8-0 లేదారు 2 వరకే ఆదాయంవస్తే అందుకు ప్రభుత్వాన్ని మాసింపరాదనికూడా ఆయన అన్నారు.

మరో25సంవత్సరాలుపోతే చేనేత కార్మికులందరూ ఎవరు మగ్గాలు వాడినా ఉత్పత్తి అయ్యే వస్త్రం చాలని స్థితి ఏర్పడవచ్చునని శ్రీ టి. టి. కె. అన్నారు. దేశంలో 10 లక్షలమంది చేనేత కార్మికులునహకార సంఘాల సభ్యత్వం కలిగి ఉన్నారని ఉత్పత్తి దాదాపు 60శాతం పెరిగిందనీ ప్రభుత్వం వికృషి చేసినా కార్మికుల శ్రేయస్సుకోసమేనని ఆయన ప్రస్తావించారు. సహకార సంఘాల ద్వారా చేనేత కార్మికులకోసం పెచ్చించాలని 10 స్పిన్నర్ కోట్లు ప్రభుత్వం కేటాయించగా అందు 1956 మార్చివరకే 55 శాతం ఖర్చుచేయబడినట్లు ఆయన కిల్లడించారు. ఇటీవలగా మిల్లు బట్టమీద సెస్సు అర్థణా పెంచబడిందనూ తనకు మగ్గంవారి స్థితి మీదగాక చేనేత కార్మికునిమీద జాలుభూతి ఉన్నదని టి. టి. కృష్ణమాచారి అన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల కొరకనీ లను ఏర్పాటుచేయవలుస్తున్నట్లు కూడా ఆయన అన్నారు.

ప్రస్తుత చేనేత బోర్డు పని తన కంత సంతృప్తికరంగా లేదంటూ శ్రీ కృష్ణమాచారి స్టాట్యూటరీ చేనేత బోర్డు ఏర్పాటుచేయాలన్న శ్రీ ఎన్. జి. రంగా సూచనను తిరస్కరించారు.

ఇటువంటి సంఘాలవల్ల లాభం లేదనీ ఒకే ఒక ఏకైక దేశవ్యాప్త సంస్థ-భారత ప్రభుత్వం-ఉండ, అది చాలునని ఆయన అన్నారు.

ఆచార్య ఎన్. జి. రంగా మాట్లాడుతూ స్టాట్యూటరీ చేనేత బోర్డు ఏర్పాటును, చేనేత సహకార సంఘంలో ప్రభుత్వాల వాటాను కోరారు. చేనేత బోర్డుతయారుచేసే స్కీములన్నీ సక్రమంగా అమలు పరుస్తూ చేనేత కార్మికులకు అనుకొన్న మేళ్ళన్నీ కలగాలంటే చేనేతకు ఖద్దరుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలలో వేరే శాఖలు ఏర్పాటుకావాలని ఆయన సూచించారు.

అన్ని రాష్ట్రాలలో 95వేల జనాభాకు మించిన చోట్ల భారీఎత్తున చేనేత ఎంపోరియంలో ఏర్పాటుకావాలని కూడా ఆయన సూచించారు. సహకార సంఘాల కార్యకర్తలకు జీతాలిచ్చి పనిచేయించాలని చేనేత కార్మికులకు వ్యాపార సర్వహక్కు రక్షణ ఇప్పించాలనీ కూడ శ్రీ ఎన్. జి. రంగా కోరారు.

కాందిశీకులకు 5 వేల ఎకరాలు

రాష్ట్ర పునరావాసశాఖా మంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15

పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులకు దాదాపు భాయువు స్థాయి మీద 50,155ఎకరములు కేటాయింపబడినవని హైదరాబాదు పునరావాస శాఖామంత్రి డా॥ చెన్నారెడ్డిగారు నిన్న శాసనసభలో చెప్పారు. భారత ప్రభుత్వమువారు ఇందుకు సంబంధించిన సదుపాయములను భూములు కేటాయింపబడినవారికి ఇస్తున్నారు.

శ్రీ పద్దూం మొహియుద్దీన్ ప్రశ్నకు సమాధానమిస్తూ హైదరాబాదు రాష్ట్రంలో 5 సం॥ నుండి ప్రత్యేకముగా 4,122మంది సింధీ జాతివారు భాయపడిపోయిరని డా॥ చెన్నారెడ్డి చెప్పారు. క్లెయిములు చేయని 95 మంది సింధీలకు, భారత ప్రభుత్వము సింధీల అవసరాలకొరకై ప్రత్యేకించిన 20 వేల రూపాయలలోనుంచి ఒక్కొక్కరికి రూ 200 చొప్పున ఇచ్చారు. 1950-55 సం॥లలో కాందిశీక విద్యార్థులకు స్కాలరు షిప్పుల క్రింద రు 517/ లు ఇచ్చారు.

ఆహార ధాన్యముల మీద రోజు రోజుకూ ధరలు పెరిగిపోతున్నప్పుడు ప్రభుత్వము దాని విషయములో ఏమి చేయుచున్నది అని శ్రీ బానం వీరాస్వామి అడుగగా డా॥ చెన్నారెడ్డి యీవిషయమై తాను దిల్లీలో చర్చ సందర్భంలో చెప్పిన అంశాన్ని పరికించుచున్నారు.

ఏప్రిల్ నెలాఖరుకు ప్రతి జిల్లాలోను బియ్యపు దుకాణములను తెరచుటకు ప్రభుత్వం నిశ్చయించలేదని శ్రీ బాపన్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రశ్నకు సమాధానంగా డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

మహాట్వాడాలో కాంటూరుకట్టలను గురించి శ్రీ నారాయణరావు వకీల్ చేసిన ప్రశ్నకు డా॥ చెన్నారెడ్డి సమాధానమిస్తూ 1955-56 టార్జెట్‌కు 6,500 ఎకరములను 1956-57 సం॥ టార్జెట్‌కు 19,093 ఎకరములు తాత్కాలికముగాను నిర్ణయింపబడినదని చెప్పారు. నాందేడ్ జిల్లా టార్జెట్టుకు ఈ రెండు సంవత్సరములలోను వరుసగా 1,000, 1,900 ఎకరములు 1955-56 సం॥నకు మొత్తము మరాట్వాడా అంతకు 0,904 ఎకరములును, నాందేడుకు 246 ఎకరములును నిర్ణయింపబడినవి.

శ్రీ శ్రీహరి ప్రశ్నకు వ్రాతమూలకంగా డా॥ చెన్నారెడ్డి సమాధానమిస్తూ 560 మంది విలేజిలెవెల్ వర్కర్లున్నారనీ వారే గ్రామ సహకార సాధక కార్యకర్తలనీ వారు వ్యవసాయమును గురించి అభివృద్ధి చేయు మార్గములను తెలుపుతారనీ చెప్పారు.

తాండూర్ తాలూకాలో ఇంతపల్లి ప్రాజక్టుద్వారా ఏడు గ్రామములలో 2,550 ఎకరములు సాగుచేయబడుతున్నవని శ్రీఅనంతరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ పి. డబ్ల్యు. డి. మంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే చెప్పారు. (యు పి-ఐ)

కృష్చేవ్ తెలుసుకోవలసిన రహస్యం!

మాస్కో, ఏప్రిల్ 15

సోవియట్ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి జార్జి మాలెంకోవ్‌కు బ్రిటన్ నుండి వచ్చిన తర్వాత ఎప్పుడూ బ్రిటన్ స్మరణ తప్పకరేపుతూనేవుంటుంది.

అయితే మరి అతని మనస్సు మార్చడానికి మీరేమి చేశారమిటి? అని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నికితా కృష్చేవ్ బ్రిటిష్ పార్లమెంటు అఫేర్స్ మిస్టర్ పారట్‌ను అడిగాడు.

అందుకు పారట్ సమాధానమిస్తూ అదే బ్రిటిష్ రహస్యమనీ ఆ రహస్యాన్ని మాలెంకోవ్ తెలుసుకున్నాడు, ఇక మీరు తెలుసుకోవలసి ఉందనీ అన్నాడు.

నిన్న బ్రిటన్ పర్యటనకై బుల్గానిన్, కృష్చేవ్‌లు మాస్కో నుండి బయలుదేరి వెళ్ళారు.

(యు- పి. ఐ-)

శ్రీరామభక్తజనసభ

హైద్రాబాదు, ఏప్రిల్ 15

స్వస్తి శ్రీ చాంద్రమాన దుర్ముఖి నామసంవత్సర చైత్రశు॥ నవమిశుక్రవారం (9 4-56) మధ్యాహ్నము 12 గంటలకు విద్యానగరు నందలి గ్రంథాలయావరణమున "శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవము" జరుగును.

కార్యక్రమము వివరాలిమి:

మధ్యాహ్నము 12 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణము.

19-4-56 సాయంత్రము 6 నుండి 8 గం॥ ల వరకు భగవద్గీత బుర్రకథ (చిక్కడపల్లిబృందము వారిచే) రాత్రి 9 నుండి 12 గం॥ ల వరకు కర్ణాటక సంగీత కార్యక్రమము. శ్రీశంకరశర్మ బృందము వారిచే (విద్యానగర్ సంగీత పాఠశాల) 20 4-56 సాయంత్రం 6 నుండి 8 గం॥ వరకు 'భరతనాట్యం' రాత్రి 9 నుండి 12 గం॥ వరకు హిందూస్థాని సంగీత సమ్మేళనము (శ్రీ గోవిందరాజులు, కృష్ణస్వామి, బృందము వారిచే) 21-4-56 సాయంత్రము 6 నుండి 9 గం॥ వరకు భరతనాట్యం. కు॥ శ్రీ. లలిత అండ్ పార్టీ వారిచే రాత్రి 10 నుండి 12 గం॥ వరకు శ్రీ సీతారాముల కల్యాణము హరికథా కాలక్షేపము (శ్రీ నరసింహ భాగవతారు గారిచే) 22 4-56 సాయంత్రము 6 నుండి 8 గం॥ వరకు నృత్యప్రదర్శనము (ఆర్. జి. డి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రాథమిక పాఠశాల బాలికలచే) రాత్రి 9నుండి 12 గం॥ వరకు ఫిడేలు కచేరి "సంగీత సుధానిధి" శ్రీ పేరి సుబ్బారావు గారిచే (కాకినాడ) 23-4-56 సాయంత్రం 6నుండి 8 గం॥ వరకు "బూరెలమూకుడు" నాటక ప్రదర్శనము విద్యానగర్ బాలబృందము వారిచే రాత్రి 9 గం॥నుండి 12 గం॥ వరకు "సతీ సక్కుబాయి" (నాటక ప్రదర్శనము శ్రీరామస్వామి బృందము వారిచే) 24-4-56 సాయంత్రం 6 గం॥ వీధులకు అన్నదానము

"ఉపన్యాసమివ్వగలవాడు"

రాజకీయ కేత్తకు నెహ్రూ నిర్వచనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

భారత ప్రధాని నెహ్రూ నిన్న ప్లానింగ్ ఫోరం సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలు, రాజకీయ కేత్తల నిలా నిర్వచించారు:

"ఏ ప్రత్యేక నైపుణ్యంగాని, ఏ ఒక్క పరీక్షయినా పాసు కాకపోవడంగాని లేకుండా ఎవ్వరైనా అనుసరించదగిన వృత్తి రాజకీయాలు ఉపన్యాసాలు దంచడం తప్పమరేమీ తెలియనివాడు రాజకీయ వేత్త కావచ్చు ఉపన్యాసాలివ్వడం మరే వృత్తిలోనూ లాభించదు. డాక్టరైనా ఇంజనీరైనా కావాలంటే కొంత విజ్ఞానం సంపాదించాల్సి ఉంటుంది"

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, ఏప్రిల్ 17

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఎస్. నాగేశ్వరశాస్త్రి, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 కె. డి. కటికర్: ఖయాల్ అహీర్ భైరవ్ విలంబిత్ (ఎక్ తాల్), 8-45 సూర్యహోన బేగమ్ గీత్: ఖుజల్, 9 00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భక్తిలహరి (రికా), 12-50మా-వా, 1-00 కవాలి (రికా), 1 10 గానసుధారి (రికా), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కె. డి. కటికర్: ఖయాల్ పూర్వి విలంబిత్ (ఎక్ తాల్), 5-45 సూర్యహోన బేగమ్: ఖుజల్, 6-00 మరాటీ కార్యక్రమం 6-30 రాగిరంజిని (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు డాక్టర్ జవాబులు జానపదగీతాలు, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ నిలువచేయబడిన ధాన్యములకు పట్టే పురుగులు, జాతి నివారణోపాయములు ప్రసంగము జానపద గీతాలు వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము, 7-45 సూర్యహోన్ బేగమ్: ఖుజల్, గీత్, 8-00 నేను చెప్పకూడదు, కాని.... నేను చదువుకొనే కోర్సులలో ఎప్పుడూ ఇస్తే ప్రసంగము, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-20 గీతావళి, 8-30 ఇందిరానింగా జయరాణి, 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రిక్షాదాదా నాటిక (హిందీ) తెలుగు మాతృక: బి. కృష్ణమూర్తి అనువాదం: పి. సోమసుందరం, 10-00కె. డి. కటికర్: ఖయాల్ బిహాగ్ విలంబిత్ (ఎక్ తాల్), దృత్ (తీన్ తాల్), 10-30ప్రసార సమాప్తి.

12 వ సంయుక్త వారము

బిమల్‌రాయ్ సమర్పించు

'దేవదాస్'

తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రసేన్

రాయల్ & లిబర్టి

హైద్రాబాద్, హైద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30, 9-30 Koll

(Screen) సినీ కార్పొరేషన్ రిలీజ్

ప్రతి హిందూ గృహమందు ప్రతి హిందూ స్త్రీచే ఆరాధించబడిన పౌరాణిక గాథ.

యం. యస్. గిటివారి

'మహాసతి సావిత్రి'

తా॥ నిరూపరాయ్, మహిపాల్, ఉమాకాంత్, అంజలీదేవి, యస్. యన్. తిపాఠి, అమీర్ బాయ్.

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల

(Trupix) ఫిలిమ్ షో రిలీజ్.

భారత చలనచిత్రములలో గొప్ప గెలుపొందిన డ్రామ.

రంజిత్ వారి

"భారత్-తేరి-యెహి-కహానీ"

తా: నిరూపరాయ్, భారత్‌భూషణ్, సుశీల, చంద్రశేఖర్. శ్రీనాత్.

దర్శకత్వం:- చతుర్భుజ్ దోసి.

తదుపరి మార్పు:- లిబర్టి హైద్రాబాదు.

సుందర్ మిక్చర్ సర్క్యూట్ రిలీజ్.

Trupix

నేటి రాత్రి నేటి రాత్రి

భరతజీ వారి...

వృత్తి ధర్మాన్ననుసరించి నలుగురి కొంపలార్పినా నిశ్చల భక్తి ప్రభావం వల్ల మోక్షం పొందిన ఒక వేశ్య గాథ.

చింతామణి (తెలుగు)

తా॥ భానుమతి, ఎన్. టి. రామారావు, రేలంగి, రంగారావు, జమున, గుమ్మడి

దీపక్ మహల్ హైద్రాబాద్.

అజంతా సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Cima.

నేటి రాత్రి నేటి రాత్రి

నరసు స్టూడియోస్

'భక్తిరామదాసు'

(తెలుగు)

డైరక్షన్: వేదాంతం రాఘవయ్య.

తారలు:- * నాగేశ్వరరావు * సావిత్రి * రేలంగి * సి. ఎస్. ఆర్. * జమున * గిరిజ * గుమ్మడి * సీత మున్నగు వారు.

సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

రాజశ్రీ రిలీజ్.

Cima మార్కండేయ వరంగల్.

Edited printed Published by N. Narothan Reddy M.A. at the Golkonda publication